

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు

## జగ్జీవన్ స్ఫూర్తితో
# బడుగుల అభ్యున్నతికి పునరంకితం



- బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలన్నదే ఎన్డీఏ లక్ష్యం
- విధ్వంసమైన రాష్ట్రాన్ని 10 నెలల్లోనే గాడిలో పెట్టాం
- ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం
- ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం

2

- పీ-4తో రాష్ట్రంనుంచి పేదరికాన్ని తరిమికొడతాం
- ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు
- ముప్పాళ్లలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- బాలికల గురుకుల వసతి గృహాన్ని సందర్శించిన చంద్రబాబు



## పీ-4కి అనూహ్య స్పందన

- కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ సంసిద్ధత
- లిఫ్ట్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ ఇస్తామన్న ప్రసాద్
- కొమ్మమూరు లిఫ్ట్‌తో కాకుమానులో 5,315 ఎకరాలు స్థిరీకరణ
- ప్రసాద్ ఔదారాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశం

4




## మంచితోనే సమాజంలో గుర్తింపు

3

- పేద కుటుంబాలు ఉన్నతికి చేరాలి
- 'మార్గదర్శి-బంగారు కుటుంబం'లో సీఎం చంద్రబాబు
- గ్రామంలో స్ఫూర్తినింపిన సీఎం చంద్రబాబు
- మార్గదర్శి గోగినేని రవిచంద్రకు సన్మానం



ఉన్నతంగా ఎదిగేందుకు
## ప్రభుత్వ భరోసా: సీఎం
- విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల అందచేత

7



## భోజనం బావుంటోందా?
- హాస్టల్ పిల్లలతో సీఎం చంద్రబాబు ముచ్చట్లు
- సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన వైనం

5

## జగ్జీవన్ రామ్ సేవలు నిరుపమానం
- మంత్రి లోకేష్ నివాళులు

4

ఐదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోని..
## వైసీపీ నాయకులను నిలదీయండి
- మంత్రి రామానాయుడు పిలుపు

10

## మైనార్టీలకు జగన్‌రెడ్డి వెన్నుపోటు
- వక్ఫ్ బిల్లుపై వైసీపీ డ్రామాలు
- సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి ధ్వజం

9



## ఎల్ వన్‌లకే ఎల్‌ఓఏలు
అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలపై సీఆర్డీఏ నిర్ణయం

7

## త్వరలో రోజా జైల్‌కి వెళ్లడం ఖాయం
- సీఎం చంద్రబాబును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- మాజీ మంత్రి రోజాకు శాప్ చైర్మన్ రవినాయుడు స్ట్రాంగ్ కౌంటర్

10

## శరవేగంగా పోలవరం పనులు
- జగన్‌రెడ్డి పాలనలో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం
- వైసీపీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు
- మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం

8

## భూకబ్జాలు..బెదిరింపులు
- న్యాయం చేయాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన నేతలు పీతల సుజాత, బొరగం

9

చైతన్యరథం

# జగ్జీవన్ స్ఫూర్తితో బడుగుల అభ్యున్నతికి పునరంకితం

- బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలన్నదే ఎన్డీఏ లక్ష్యం
- విధ్వంసమైన రాష్ట్రాన్ని 10 నెలల్లోనే గాడిలో పెట్టాం
- ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం
- ఎస్సీల సంక్షేమం కోసం 27 పథకాలను అమలు చేశాం
- పీ-4తో రాష్ట్రం నుంచి పేదరికాన్ని తరిమికొడతాం
- ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ముప్పాళ్లలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- బాలికల గురుకుల వసతి గృహాన్ని సందర్శించిన చంద్రబాబు



ఎన్టీఆర్ జిల్లా, ముప్పాళ్ల (చైతన్యరథం): జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో బడుగుల అభ్యున్నతికి పునరంకిత మవుతామని, బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్క రించాలన్నదే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎస్సీల సంక్షేమంకోసం 27 పథ కాలను అమలుచేశామని, ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. గత పాలకులు రాష్ట్రా న్ని సర్వనాశనం చేసి, రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం మోపగా కేవలం 10 నెలల్లోనే విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టామని అన్నారు. పేదరికంలేని సమాజమే తన లక్ష్యమని అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా చందర్ల పాడు మండలం ముప్పాళ్లలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. బాలి కల గురుకుల వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దే శించి ప్రసంగించారు.

## జగ్జీవన్ స్ఫూర్తితో ముందుకెళ్తాం

జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో అట్టడుగువర్గాల అభ్యున్న తికి ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోంది. చిన్నతనంలోనే సమాజంలోని అసమానతలపై జగ్జీవన్‌రామ్ పోరాడా రు. ఆరోజుల్లో పాఠశాలల్లో రెండుకుండల సిద్ధాంతం ఉంటే కుండలు బద్దలుకొట్టిన ధైర్యశాలి జగ్జీవన్‌రామ్. ఆయన సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ శక్తిగా మారారు. జగ్జీవన్‌రామ్ 1935నుంచి 1977 వరకూ రాజకీయాల్లో ఉన్నారు. 30 ఏళ్లు కేంద్రంలో మంత్రిగా పనిచేశారు. 50 ఏళ్లు ఎంపీగా పనిచేశారు. ఏ పదవిని స్వీకరించినా దానికి వన్నె తెచ్చారని సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు.

## ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకున్నాం

ఎస్సీలు సమాజంలో ఎదుర్కొంటున్న అసమానతలు, అంటరానితనాన్ని కళ్లారా చూశాను. సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. గ్రామాల్లో సాంఘిక సమానత్వంపై అవగాహన సదస్సులు నిర్వహించాం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణపై గళం విప్పాను. ఏబీసీడీ కేటగిరీ విభజన కోసం 1996లో కమిటీ వేశాం. అలా ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం సుదీ ర్ఘంగా సాగింది. బడుగులకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశానిదే. బాలయోగిని లోక్ సభ స్పీకర్‌నిచేశాం. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ చేశాం. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అంబేద్కర్‌కు భారతరత్న రావడంలోనూ, నేను యునైటెడ్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కేఆర్ నారాయణన్ రాష్ట్రపతి కావడంలోనూ కీలకపాత్ర పోషించాం. దేశంలో తొలిసారిగా ఎన్టీఆర్ ఆధ్వర్యం లో జగ్గీవన్‌రామ్ విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.

## ఎస్సీలను ఆర్థికంగా పైకి తెచ్చాం

ఎస్సీల కోసం రూ.8,400కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకొచ్చాం. ఎన్టీఆర్ ప్రారంభించిన రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎస్సీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం. 1997లో స్టడీ సెంటర్లు ఏర్పా టు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 190 రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్షా 18వేల మంది విద్యార్థులున్నారు. రెసి డెన్షియల్ హాస్టళ్లలో లక్షమంది ఉన్నారు. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీ పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్ల లో చదివించే బాధ్యత తీసుకుంటాం. ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. జగ్జీవన్ జ్యోతి కింద ఎస్సీలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. 2014-19 మధ్య కాలంలో ఎస్సీలకు ఇన్నోవా కార్లు ఇచ్చాం. ఎస్సీ పిల్లలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేశాం. ఎస్సీల సంక్షేమం, అభ్యున్న తికి మేము తెచ్చిన 27 పథకాలను గత పాలకులు రద్దు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల 14 వేల ఎస్సీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. ఈ ఏడాది 20లక్షల ఎస్సీ కుటుంబాల ఇళ్లకు సోలార్ విద్యుత్ అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీఆర్ భరోసా కింద 11 లక్షల 38 వేలమంది ఎస్సీలకు పింఛను అందిస్తున్నాం. లక్షా 56 వేల కుటుంబాలకు హౌసింగ్‌లో మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని ఆదర్శ గ్రామ యోజన కింద రూ.62కోట్లతో ప్రత్యేక వసతులు కల్పిస్తున్నాం. ఎస్సీలకు నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## పీ-4తో చరిత్ర తిరగరాస్తాం

పేదరికం నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమా నికి శ్రీకారం చుట్టాం. సమాజంలో ధనవంతులు మరింత ధనవంతులుగా పేదలు మరింత పేదలుగా తయారవడం ప్రమాదకరం. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. మనం తిరిగి సమాజానికి ఎంతోకొంత మేలు చేయాలి. అందుకే సమాజంలో అవకాశాలు అంది పుచ్చుకుని ఆర్థికంగా ఎదిగిన వారు అట్టడుగున ఉన్న పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి. చేతనైనంత సాయంచేసి వారిని అన్ని విధాలా పైకి తేవాలి. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10శాతం మంది...అట్టడుగున ఉన్న 20శాతం మందికి చేయూ తను ఇవ్వడం ద్వారా మంచి ఫలితా లు సాధించవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల కుటుంబాలను ఎంపిక చేశాం. ఒకప్పుడు నేనిచ్చిన జన్మభూమి పిలుపుకు స్పందించి ప్రపంచంలోని తెలు గువారు కది లివచ్చారు. సొంతూర్లలో రోడ్లు వేశారు. స్మశానాలు కట్టించారు. ఆ స్ఫూర్తి కొనసాగించాలని మార్గదర్శి లను కోరుతున్నాను. దాతలు ముందుకొచ్చి బంగారు కుటుంబాలను తయారుచేస్తే వారు ఆర్థికంగా ఎదిగి మార్గదర్శిలుగా తయారవుతారని చంద్రబాబు ఉద్బోధించారు.

## విధ్వంసమే అజెండాగా గత ఐదేళ్ల పాలన

నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తే రాష్ట్రం బాగు పడుతుంది. ఒక నాయకుడు విధ్వంసపు ఆలోచనలు చేస్తే ఆ రాష్ట్రం నాశనమవుతుంది. గత పాలకులు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారు. రూ.10 లక్షల కోట్ల అప్పులు మన నెత్తిపై వేశారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ప్రజా సేవే పరమావధిగా ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు వివరించారు.

## బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీ

నేను నిత్యం సమాజాన్ని అధ్యయనం చేస్తూ ఉంటాను. ఏదయినా 20, 30ఏళ్ల ముందే ఆలోచిస్తా ను. నా మాటలు ఆచరణలో పెట్టిన వారు బాగు పడ్డారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొస్తే నేను రెండోతరం సంస్కరణ లకు శ్రీకారం చుట్టాను. ప్రధాని మోదీ సమర్థ నాయ కత్వంలో 2047నాటికి ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటుంది.. అమెరికావంటి దేశాల్లో అక్కడి వారికంటే మన భారతీయులదే అత్యధిక తల సరి ఆదాయం నమోదవుతోంది. స్వర్ణాంధ్ర విజన్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది ఎన్డీఏ ప్రభుత్వ సంకల్పంగా పెట్టుకున్నాం. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం గా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల కాగా 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది.

## అందరికీ సంక్షేమం

ఓవైపు అర్హులకు సంక్షేమం అందిస్తూనే మరోవైపు రాష్ట్రమంతటా అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తు న్నాం. గత ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపేసిన అమరావతి పనులు మొదలుపెట్టాం. గత పాలకులు గోదావరిలో కలిపేసి పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. నా ఆడబిడ్డలు ఇబ్బంది పడకూడ దని ఆనాడు దేశంలోనే మొదటిసారిగా దీపం పథకానికి శ్రీకారం చుట్టాను. నేడు దీపం 2 కింద పేదలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, మంచానికే పరిమితమైనవారికి మాన వతా దృక్పథంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు నెలకొల్పాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వ రుణాల ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నాం. మే నెలలో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద నగదు జమ చేస్తాం. అన్నదాత సుఖీభవ కింద కింద రైతులకు రూ.20వేలు ఇస్తాం. మత్స్యకారుల జీవనోపాధికి రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందిస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు జనాభా నియంత్రణపై నేను మాట్లాడాను. ప్రతి జంటా ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలను కనాలని నేనే పిలుపునిస్తు న్నాను. అభివృద్ధి చెందిన దేశాలు జనాభా కొరతతో ఇబ్బందులు పడుతున్నాయి. ఆ పరిస్థితి మనదేశానికి రాకూడదన్నదే నాఉద్దేశం. అలాగే నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారడం నాకు ఎంతో సంతోషాన్నిస్తుందని చంద్రబాబు అన్నారు.

## నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు

నందిగామలో గత ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదు. పాలకుల నిర్లక్ష్యంతో వేదాద్రి ఎత్తిపోతల పథకం పడకేసింది. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.15 కోట్లు విడుదల చేస్తాం. రైతులకు ఇబ్బంది లేకుండా రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. ఏటూరు, ముగులూరు కాజ్‌వే పనుల కోసం రూ.2 కోట్ల 20 లక్షలు విడుదల చేస్తాం. కంచకచర్ల మండలంలో స్థానికంగా బ్రిడ్జ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తాం. సుబాబుల పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటాం. అమెరికాలో పరిణామాలవల్ల ఆక్వా రంగం దెబ్బతినే పరిస్థితి నెలకొంది. ఆక్వా సాగుపై దృష్టిపెడతాం. అలాగే రైతులు పండించే ప్రతి పంటకూ గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన నీరు, అర్హులకు ఉచిత కరెంటు, ఇండ్లపై సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటు, ఇంటర్నెట్, మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకూ కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. ముప్పాళ్ల గ్రామంలోని ఎస్సీలందరూ 240 యూనిట్లు కరెంటు ఉత్పత్తి చేసుకునేలా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేస్తాం. బీసీలకు కూడా రెండు కిలోవాట్లకు రూ.20 వేల రూపాయిలు అదనంగా సబ్సిడీ ఇస్తాం. మూడు కిలోవాట్లు పెట్టుకుంటే రూ.98వేల సబ్సిడీ ఇస్తాం. అగ్రవర్ణాల వారు సోలార్ ఏర్పాటు చేసుకుంటే మూడు కిలోవాట్లకు రూ.78 వేలు ఇస్తాం. పొలాల్లో పంప్ సెట్లకు సోలార్ ఉచితంగా పెట్టిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



# మంచితోనే సమాజంలో గుర్తింపు



- పేద కుటుంబాలు ఉన్నతికి చేరాలి
- 'మార్గదర్శి-బంగారు కుటుంబం'లో సీఎం చంద్రబాబు
- గ్రామంలో స్ఫూర్తినింపిన సీఎం చంద్రబాబు
- మార్గదర్శి గోగినేని రవిచంద్రకు సన్మానం

నందిగామ/ ముప్పాళ్ల (చైతన్య రథం): సమాజానికి ఏదైనా మంచి చేసినప్పుడు తృప్తి కలుగుతుంది. గుర్తింపు, గౌరవం కావాలని కొందరు అనుకుంటుంటారు. డబ్బుతో ఎప్పుడూ గౌరవం రాదు. సమాజానికి మంచిపని చేస్తేనే గౌరవం, గుర్తింపు లభిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం అనంతరం 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ గ్రామంలో 41 పేద కుటుంబాలు ఉన్నట్టు గుర్తించామన్నారు. ప్రజావేదిక సభలో బంగారు కుటుంబ సభ్యుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్గదర్శి గోగినేని రవిచంద్రను సన్మానించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

## ప్రపంచంలోనే అద్భుత కార్యక్రమం పీ-4

'మార్గదర్శి-బంగారు కటుంబం' ఒక చరిత్రాత్మక కార్యక్రమం. ఇటువంటిది ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రభుత్వాలు సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతో పాటు ఆర్థిక సంస్కరణలు కూడా తీసుకొచ్చాయి. సంక్షేమ కార్యక్రమాలతో కొంత వెసులుబాటు వచ్చినా అసమానతలు తగ్గడం లేదు. ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. పేదరికం వెంట తెచ్చుకుంటే వచ్చేది కాదు. తరతరాలు పేదరికంలోనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. పీ-4 ద్వారా పేదలకు సహకారం అందుతుంది. భారతరాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్‌కు ఆ రోజుల్లో బరోడా మహారాజు ఆర్థిక సహకారం అందించారు. లండన్ వెళ్లి చదువుకోవడానికి చేయూతనిచ్చారు. దేశం మెచ్చుకునే మేథావిగా అంబేద్కర్ తయారయ్యారు. అబ్దుల్ కలాంలాంటి గొప్ప వ్యక్తి వెనక కూడా అయ్యంగార్ ఉన్నారు. కలాంను అయ్యంగార్ శిష్యుడిగా దగ్గరకు తీసుకుని గణితం, సైన్స్ నేర్పించి శాస్త్రవేత్త అవ్వడానికి సాయపడ్డారు. వివేకానందను రామకృష్ణ పరమహంస తీర్చిదిద్దారు' అని సీఎం ఉద్ఘాటించారు.

## పేద పిల్లలు పైకి ఎదగాలి

'స్వాతంత్ర్య సమరయోధులు గాంధీ అయినా, ఎన్టీఆర్, మోదీ, నేను చిన్న కుటుంబాల్లోనే పుట్టాం. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అంచలంచెలుగా ఎదిగాం. మీ పిల్లలు కూడా ఇదేవిధంగా పైకి రావాలి. అందుకే ఈ పీ-4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేద కుటుంబాలను పేదరికం నుంచి పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ పీ-4 తెచ్చాం. ఈ గ్రామంలో గుర్తించిన 41 బంగారు కుటుంబాలతోపాటు ఎవరైనా బంగారు కటుంబంలో చేరే వారికి అవకాశం కల్పిస్తాం. బాగా చేసిన మార్గదర్శులను గౌరవించి, సన్మానిస్తాం' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.



బంగారు కుటుంబానికి ఎంపికైన పగడాల నాగరత్నం మాట్లాడుతూ 'నాకు ఇద్దరు పిల్లలు. బాబు రెండవ క్లాసు చదవుతున్నాడు. నా భర్త పొలం పనులకు వెళ్తున్నారు. నేను మిషన్ నేర్చుకుంటున్నాను. సొంత ఇల్లు, స్థలం కూడా లేదు. నేను కుట్టుమిషన్ నేర్చుకుంటున్నాను. నాకు కుట్టు మిషన్, నా భర్తకు ఆటో అందిస్తే ఉపాధి పొందుతాం' అని చెప్పుకున్నారు.

మరో బంగారు కుటుంబ సభ్యురాలు భాగ్యమ్మ మాట్లాడుతూ.. నాకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నేను ప్రస్తుతం వేరుగా ఉంటున్నా. నా భర్త ఏడాది క్రితం చనిపోయారు. నాకు పెన్షన్ అందించాలని కోరుతున్నా అని అడిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిస్పందిస్తూ.. 'కలెక్టర్ గారూ... భాగ్యమ్మకు వెంటనే పింఛను మంజూరు చేయండి' అని ఆదేశించారు. మరో బంగారు కుటుంబ సభ్యురాలు రమాదేవి మాట్లాడుతూ.. నేను ఇంటర్మీడియట్ చదివా. నా భర్త ఆరవ తరగతి చదివారు. మాకు ఇద్దరు పిల్లలున్నారు. వారు ప్రభుత్వ స్కూల్లో చదువుకుంటున్నారు. నా భర్త కూలీ పనులకు వెళ్తే రోజూ రూ.300 వస్తోంది. మాకు ఉండటానికి సొంత ఇల్లు లేదు. ఇల్లు కట్టించి, గేదెలు అందిస్తే వాటిని చూసుకుంటాం' అని అడిగారు. మరో సభ్యుడు కోంద్రు రమేష్ మాట్లాడుతూ 'మాకు సొంత ఇల్లు లేదు. నా భార్య, కుమారుడు చనిపోయారు. చిన్న కొడుకు ఏడవ తరగతి చదువుకుంటున్నాడు. నేను కూలీ పనులకు వెళ్తే రోజుకు రూ.350 వస్తుంది. 18 ఏళ్ల వయసు కొడుకును పోగొట్టుకున్నా, సాయం అందిస్తే చిన్నకొడుకునైనా చదివించుకుంటాను.

మార్గదర్శి గోగినేని రవిచంద్ర మాట్లాడుతూ.. 'సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన పీ4 -జీరో పావర్టీ కార్యక్రమం స్ఫూర్తి నింపేలా ఉంది. పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు దీని గురించి ఆసక్తిగా అడుగుతున్నారు. గతంలో ఏదైనా సాయం అందించడానికి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయడానికి సమయం పట్టేది. లబ్ధిదారులకు నిజంగా చేరుతుందా? లేదా? అనే సంశయం కలిగేది. కానీ ఈ పీ-4 అందరికీ అందుబాటులో ఉంది. పెద్దవరం గ్రామంలో మాకు ఇథనాల్ తయారీ యూనిట్ ఉంది. గతేడాది కొత్త యూనిట్ కూడా ప్రారంభించాం. 480మంది ఉపాధి పొందుతున్నారు. బంగారు కుటుంబంలో ఎంపికైన పగడాల నాగరత్నం బిడ్డల చదవును మేం భరిస్తాం. ఆమె భర్తకు ఆటో ఇవ్వడంతోపాటు మా ఫ్యాక్టరీలో వ్యాపారం చేసుకుని ఎంట్రప్రెన్యూర్ అయ్యే అవకాశాన్ని కల్పిస్తాం. నాగరత్నం కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం. వారి కుటుంబ ఎదుగుదలకు మా సంస్థ నుంచి పూర్తి సహకారం అందిస్తాం' అన్నారు. ఈ సందర్భంగా గోగినేని రవిచంద్రను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. గ్రీన్ వే గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత తోటకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ 'పరిటాలలో మేము బ్రిక్స్ ఫ్యాక్టరీ పెట్టాం. జన్మభూమి కార్యక్రమం రూపంలో పీ-4 వచ్చింది. మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నాం. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురితో మాట్లాడి నాలుగైదు కటుంబాలు దత్తత తీసుకునేలా చేస్తాం. మాకు దాదాపు 500 కన్సల్టెన్సీలతో సంబంధాలు ఉన్నాయి. డిజిటల్ మార్కెట్‌లో ఈ పీ-4 ప్రమోట్ చేస్తాం. ఒక వెయ్యి కుటుంబాలు బంగారు కుటుంబంలో ఎంపికయ్యేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తాను' అని ప్రకటించారు. ట్విల్స్ క్లాతింగ్ ఇండియా డైరెక్టర్ జయేష్ కుమార్ షా మాట్లాడుతూ... 'మేం ఈ నేలపై పుట్టి పెరిగాం. మాకు ఈ జన్మభూమి చాలా ఇచ్చింది. వచ్చిన అవకాశాలతో వ్యాపారం చేసి పైకి ఎదిగాం. మాకు ఎంతో ఇచ్చిన ఈ సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత ఉంది. ఈ పీ-4 గురించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చెప్పినప్పుడు చాలా సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చింది. నాకు ఏ బాధ్యత అప్పగించినా తప్పకుండా ముందుకు తీసుకెళ్తాను' అని హామీ ఇచ్చారు.

కేసీపీ ఇండియా సుగర్ ఫ్యాక్టరీ ప్రతినిధి మధుసూధన్ రావు మాట్లాడుతూ 'ఈ పీ-4 వినూత్న కార్యక్రమం. దేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమం. పేదరిక నిర్మూలన కోసం మీరు వేసిన అడుగులో మేం అడుగుల వేస్తాం. ముక్త్యాల గ్రామాన్ని మేం దత్తత తీసుకున్నాం. గ్రామంలో 800 మందికి హెల్త్ కార్డులు అందించాం. ముప్పాలలో వేల్పుల మణెమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. ఆ కుటుంబంలోని విద్యార్థులకు విద్యకు అవసరమైన సాయాన్ని అందిస్తాం' అని ప్రకటించారు. అంబా కోచ్ బిల్డర్స్ నుంచి వల్లభనేని రామకృష్ణ మాట్లాడుతూ.. 'మీ స్ఫూర్తితో మేం ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుంటాం. విద్య, వైద్యానికి సంబంధించి కుటుంబ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబుకు హామీ ఇచ్చారు.










# పీ-4కి అనూహ్య స్పందన

- కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ సంసిద్ధత
- లిఫ్ట్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ ఇస్తామన్న ప్రసాద్
- కొమ్మమూరు లిఫ్ట్‌తో కాకుమానులో 5,315 ఎకరాలు స్థిరీకరణ
- ప్రసాద్ ఔదార్యాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశం



అమరావతి (చైతన్య రథం): అట్టడుగునున్న పేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన పీ4 కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు... పేదలకు చేయూతను అందించేలా పీ-4 కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు సంపన్నవర్గాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు మార్గదర్శకులుగా ఉండి... బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఈక్రమంలో ఏకంగా సొంత నిధులతో ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి ఇవ్వడానికి గుంటూరు జిల్లాలో ఒక పారిశ్రామికవేత్త ముందుకు వచ్చారు.

గుంటూరు జిల్లా కాకమాను మండలంలో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొమ్మమూరు కెనాల్ ద్వారా నీటి సౌకర్యం ఉన్నా... చివరి భూములకు నీరు అందడం లేదు. ఇక్కడ లిఫ్ట్ నిర్మిస్తే ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయి. దీంతో ఈ సమస్యను పరిష్కరించడానికి పీ-4పై సీఎం ఇచ్చిన పిలుపును అందుకుని ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ ముందుకు వచ్చారు. తమ సొంతూరులో రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కోవడం ప్రముఖ విత్తన తయారీ సంస్థ 'ప్రసాద్ సీడ్స్' యాజమాన్యాన్ని కదిలించింది. సమస్య పరిష్కారం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించేందుకు ప్రభుత్వంతో భాగస్వాములు అవుతామని ఈమేరకు ప్రసాద్ సీడ్స్ చైర్మన్ కారుమంచి ప్రసాద్ ముఖ్యమంత్రిని కలిసి వివరించారు. కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణానికి రూ.10 కోట్లు వితరణ ఇస్తామని చెప్పారు. తద్వారా తమ సొంతూరు కాకుమాను గ్రామంతో పాటు ఆ చుట్టుపక్కల గ్రామాల్లో సాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ప్రసాద్ వితరణ ఎంతోమందికి స్ఫూర్తి

కారుమంచి ప్రసాద్ సూచించిన విధంగా కొమ్మమూరు ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు డీపీఆర్ సిద్ధం చేసి, త్వరగా అనుమతులు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రసాద్ అందించే ఆర్థిక సాయం ద్వారా లిఫ్ట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. సొంత గ్రామంలో రైతులకు మేలు చేసేందుకు పెద్దమనసుతో ప్రసాద్ ముందుకు రావడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. తాను ఏ ఆలోచనతో అయితే పీ-4 విధానాన్ని ప్రకటించానో.... దాన్ని అర్థం చేసుకుని వివిధ వర్గాల ప్రజలు ముందుకు రావడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని సిఎం అభిప్రాయ పడ్డారు.

### 4 దశాబ్దాలుగా సీడ్స్ బిజినెస్

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం కాకుమాను గ్రామానికి చెందిన కారుమంచి ప్రసాద్ 4 దశాబ్దాలుగా విత్తన వ్యాపారంలో ఉన్నారు. 1995 నుంచి ఆ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సహాయం చేస్తూ వస్తున్నారు. పెదనందిపాడు లిఫ్ట్ స్కీంను పూర్తి చేయడానికి 1995లో ఆయన ఆర్థిక సాయం అందించారు.

### కొమ్మమూరు లిఫ్ట్ ఇలా...:

43 కి.మీ పొడవున్న కొమ్మమూరు కాలువలో చివరి 10 కి.మీ. మేర భూములకు ఎన్నాళ్లగానో సాగునీరు సరిగ్గా అందడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కాకమాను దగ్గర కొమ్మమూరు కాలువపై లిఫ్ట్‌ను నిర్మించాల్సి ఉంది. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాకారమైతే కాకమాను, బీకే పాలెం, అప్పాపురం, గరికపాడు, కొండపాతూరు గ్రామాల్లోని సుమారు 5,315 ఎకరాలకు పుష్కళంగా నీరు అందుతుంది. అలాగే కాకమాను మండలంలో ప్రజలకు తాగునీటి సమస్య తీరుతుంది. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి 10 కి.మీ. పొడవునా చివరి ఆయకట్టు వరకు 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా 100 అడుగుల వెడల్పుతో కాలువ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా ఈ ప్రాజెక్టుకు సాయం చేసేందుకు ప్రసాద్ ముందుకు రావడంతో ప్రభుత్వం కూడా అవసరమైన నిధులు వెచ్చించి పనులు పూర్తి చేయనుంది.








## జగ్జీవన్ రామ్ సేవలు నిరుపమానం

**- మంత్రి లోకేష్ నివాళులు**

అమరావతి (చైతన్యరథం): భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానం అన్నారు. దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.








# భోజనం బావుంటుందా?

## హాస్టల్ పిల్లలతో సీఎం చంద్రబాబు ముచ్చట్లు

### సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన వైనం

ముప్పాళ్ల/ నందిగామ (చైతన్య రథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా? అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా? అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.























చైతన్యరథం



# సంపద సృష్టి.. ఉద్యోగ కల్పన అమరావతి లక్ష్యం!

## 43ఏళ్ల టీడీపీ ఉజ్వల చరిత్ర -గుణపాఠాలు 7



-గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

### హెలికాప్టర్ ప్రమాదంలో వై.ఎస్ మరణం

- హెలీకాప్టర్ సిబ్బంది వాతావరణం సరిగా లేదని సూచించినా వైఎస్ పర్యాణం చేశారు.
- 02.09.2009న వైఎస్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నల్లమల ఫారెస్టులో కూలిపోయింది. వైఎస్‌తోపాటు అందులోని అందరూ చనిపోయారు.
- ఏవియేషన్ విచారణ తీవ్రమైన ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల హెలీకాప్టర్ కూలిపోయిందని నిర్ధారించారు.
- కానీ జగన్ ముఠా రిలయన్సు కుట్రవల్ల కూలిందని వారి స్టోర్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా దాడులు చేశారు. తిరిగి రిలయెన్స్ ప్రతినిధికి జగన్ రాజ్యసభ సీటు ఇచ్చారు.
- వైఎస్ శవ ఖననం జరగక ముందే సీఎం పదవి కోసం జగన్ సంతకాల సేకరణ చేయించారు.
- కాంగ్రెస్ అధిష్టానం రోశయ్యను సీఎం చేసింది. రోశయ్యను ముప్పుతిప్పలు పెట్టి చివరకు కాంగ్రెస్‌ను చీల్చి సొంత పార్టీ పెట్టుకున్నాడు. ఏ కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకొని లక్ష కోట్లు కొట్టేశాడో ఆ కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచి దోపిడి సొమ్ముతో ఆ పార్టీని హైజాక్ చేశాడు. వైఎస్ మరణంతో ఏర్పడ్డ సానుభూతిని సొమ్ము చేసుకోవడానికి మాస్టర్ ప్లాన్ వేశారు. దోపిడి సొమ్ముతో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకన్నా మిన్నగా వైఎస్ విగ్రహాలు ఊరూరా పెట్టించాడు.
- ఓదార్పు యాత్రతో రాష్ట్రమంతా ఊరూరా తిరిగి తన తండ్రి సంక్షేమ ప్రదాతగా నమ్మించాడు. చంద్రబాబుపై నిందా ప్రచారం చేశారు.
- హైకోర్టు ఆధ్వర్యంలో జరిగిన సీబీఐ విచారణలో జగన్ దోపిడీకి ఆధారాలు లభించాయి. అరెస్టు చేసి జైలుకు పంపారు. సోనియాగాంధీతో లాలూచిపడి బెయిల్‌పై బయటపడ్డాడు.
- 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించారు. 2009 డిసెంబర్ 9న కేంద్ర హోంమంత్రి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రకటన చేశారు. కేసీఆర్ దీక్ష విరమించారు. మార్చి 2010లో రోశయ్య స్థానంలో నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డిని ఏపీ సీఎంగా కేంద్రం నియమించింది.

### 1) అసమాన రాష్ట్ర విభజన:

### ఏకపక్షంగా ఆస్తులు పంపకం.

- స్వల్ప మెజార్టీతో అధికారానికి రావడంతో ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే దుస్సాహసానికి వైఎస్ పూనుకున్నాడు. చంద్రబాబుపై సభాసంఘాలు, విచారణ కమిటీలు వేసి ఇబ్బందులు పెట్టాడు. టీడీపీని లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికారు. అన్నింటిని చంద్రబాబు ధీటుగా ఎదుర్కొన్నారు.

### వస్తున్నా మీ కోసం పాదయాత్ర :

- వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి 208 రోజులు 2817 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. చంద్రబాబు పాదయాత్ర ప్రజాదరణకు తట్టుకోలేక రాష్ట్ర విభజనకు పూనుకున్నారు.
- ఢిల్లీలో తెలుగువారి ప్రాభవాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. భాగ పరిష్కారం కూడా అసమానంగా చేశారు.

ఎ) ఆదాయం కేటాయింపులు: 58.42శాతం జనాభా ఉన్న ఏపీకి 14వ ఆర్థిక సంఘం 46శాతం కేటాయించారు.

బి) ఆస్తుల విభజన: ఆస్తుల్ని భౌగోళికంగా విభజించారు. దీంతో 1.5 లక్షల కోట్ల ఆస్తులు అదనంగా తెలంగాణకు పోయాయి.

సి) జనాభా ప్రాతిపదికన అప్పులు కేటాయించారు.

డి) విద్యుత్ పంపిణీ వినియోగం ప్రాతిపదికన కేటాయించారు.

ఇ) పన్నుల రీఫండ్ జనాభా ప్రాతిపదికన కేటాయించారు.

ఈ) సింగరేణి 9వ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ భౌగోళిక ప్రాతిపదికన తెలంగాణకు 51శాతం ఇచ్చారు. సింగరేణి అనుబంధ సంస్థ ఏపీ హెచ్‌ఎంఈఎల్ భౌగోళికంగా ఏపీలోని కొండపల్లిలో ఉన్నా ఏపీకి కేటాయించలేదు. ఇందువల్ల దక్షిణాదిలో అన్ని రాష్ట్రాలకన్నా ఏపీ వెనుకపడ్డ రాష్ట్రమైంది. జగన్ పాలన విభజన కన్నా ఎక్కువ నష్టం చేసింది.

### 2014-19 చంద్రబాబు పాలన -నవ్యాంధ్ర పునర్నిర్మాణం

- నవ్యాంధ్రలో 2004 ఎన్నికల్లో 175 శాసనసభ స్థానాలకుగాను 102 సీట్లలో టీడీపీ విజయం సాధించింది.
- బీజేపీ కలిసి పోటీ చేయగా జనసేన మద్దతు ఇచ్చింది. అసమాన విభజనవల్ల తీవ్రంగా నష్టపోయిన నవ్యాంధ్ర తిరిగి అభివృద్ధి సాధించాలంటే పోలవరం నదుల అనుసంధానం కీలకమని భావించారు.
- పోలవరం నిర్మాణం సజావుగా జరగాలంటే తెలంగాణలో ఉన్న ఏడు మునక మండలాలు ఏపీలో కలపాలి. 7 మండలాలు కలిపితేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.
- ప్రధాని నరేంద్ర మోదీ క్యాబినెట్ 7 మండలాలను కలుపుతూ ఆర్డినెన్స్ ఇచ్చింది.
- 08.05.2014న చంద్రబాబుతో పాటు మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది.
- 16మంది టీడీపీ నేతలు ఎంపీలుగా గెలిచారు. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి రెండు మంత్రి పదవులు ఇచ్చారు.
- 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్తు లోటుతో నవ్యాంధ్ర ఏర్పడింది. 16 వేల కోట్ల లోటుతో రాష్ట్రం ఏర్పడింది.
- కేంద్ర విద్యా సంస్థలన్నీ హైదరాబాదులోనే ఉన్నవి. నవ్యాంధ్రలో లేవు. పెద్ద పరిశ్రమలన్నీ హైదరాబాదులోనే. నవ్యాంధ్రలో తగినన్ని పరిశ్రమలు లేక నిరుద్యోగం అధికంగా ఉంది.
- రాజధాని నగరం నిర్మించడానికి సరిపడా నిధులు లేవు. రాజధాని నిర్మాణానికి భూములు కొనాలంటే సాధ్యమయ్యే పని కాదు.
- 67 స్థానాలతో ప్రతిపక్షంగా ఉన్న జగన్‌కు ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదు. రాష్ట్ర ఆర్థిక దుస్థితి ఆయనకు పట్టదు. అడుగడుగునా ప్రభుత్వంపై దుష్ప్రచార దాడులు.
- కేసీఆర్ ప్రభుత్వం వైసీపీ కుమ్మక్కై అనేక కుట్రలు చేశారు. ఇంత సంక్లిష్ట స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం పనిచేయాల్సి వచ్చింది.

### విద్యుత్ వెలుగులు తెచ్చిన చంద్రన్న

- విద్యుత్ రంగంపై శ్రద్ధ పెట్టి 6 నెలల్లోనే కరెంటు కోతలు లేకుండా చేశారు.
- 2014 -19 మధ్య రెండవ దశ విద్యుత్ సంస్కరణలు చేపట్టి 9463 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్‌లను స్థాపించారు. ఇందులో రాయలసీమలో ఏడు వేల మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్, విండ్ విద్యుత్ ప్లాంట్‌లు స్థాపించి స్థానికులకు 13వేల ఉద్యోగాలు చంద్రన్న కల్పించారు.
- పంచాయతీ శాఖ మాత్యులు నారా లోకేష్ 21 లక్షల ఎల్ఈడి వీధిలైట్లు ఏర్పాటు చేశారు.
- ఐదేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచలేదు.
- నేడు రాష్ట్రంలో 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. అందులో చంద్రబాబు ఒక్కడే పెంచిన విద్యుదుత్పత్తి 15 వేల మెగావాట్లు.
- 17 మంది సీఎంలలో 16మంది తల్లి పిల్ల కాంగ్రెస్ సీఎంలు పెంచింది కేవలం 5 వేల మెగావాట్లే.
- చంద్రబాబు వల్లే రైతులకు ఉచిత కరెంటు ఇవ్వగలుగుతున్నాం.
- అలాగే ఎస్సీ ఎస్టీ, బీసీ వృత్తులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వగలుగుతున్నాం.
- పరిశ్రమలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై నమ్మకంతో పాటు విద్యుత్ కూడా ఒక కారణం.


### పట్టిసీమ -పోలవరం -నదుల అనుసంధానం

- 16 నెల్లోనే పట్టిసీమను నిర్మించి గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేయడం రికార్డుగా ఉంది. పట్టిసీమను ఒట్టిసీమ అని జె.ముఠా హేళన చేసింది.
- పట్టసీమ వల్ల కృష్టాడెల్టాలో రూ.50 వేల కోట్ల విలువైన ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి.
- పట్టిసీమ వల్ల రాయలసీమకు అధికంగా సాగునీటి సరఫరా సాధ్యమైంది.
- చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధపెట్టి పోలవరాన్ని 72 శాతం పూర్తి చేశారు.
- చంద్రబాబు ప్రభుత్వం 2019లో కొనసాగించివుంటే 2021నాటికే పోలవరం పూర్తి అయ్యేది. 960 మెగావాట్ల జలవిద్యుత్ వచ్చేది.
- పోవవరం పూర్తయితే నాగావళి, వంశధార, కృష్ణా, పెన్నా, స్వర్ణముఖి నదులు అనుసంధానం జరిగి కరువురహిత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఉండేది.
- 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం మొత్తం రూ.7 లక్షల కోట్లు బడ్జెట్ ఖర్చు చేయగా, అందులో సాగునీటి ప్రాజెక్టులపై రూ.71 వేల కోట్లు ఖర్చు చేసింది.
- 2019-24 మధ్య జగన్ ప్రభుత్వం మొత్తం 12 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేయగా, అందులో సాగునీటి ప్రాజెక్టులపై ఖర్చు చేసింది కేవలం 31 వేల కోట్లు మాత్రమే.
- 2019-24 మధ్య రాయలసీమ ప్రాజెక్టులపై జగన్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం 3 వేల కోట్లు మాత్రమే. 2019-24 మధ్య రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు రూ.12,500 కోట్లు ఖర్చు చేశారు.
- ఆనాడు జలయజ్ఞాన్ని జగన్ ధనయజ్ఞంగా మార్చాడు. కృష్ణా మిగులు జలాల్లో హక్కు కోరబోమని వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు లేఖ ఇచ్చి అన్యాయం చేశారు.
- జగన్ రాయలసీమ లిఫ్ట్ పేరుతో జల జగడం పెట్టి కృష్ణ, తుంగభద్ర, గోదావరి నదీ జలాలపై నవ్యాంధకున్న ప్రత్యేక హక్కుల్ని కేంద్రానికి ధారాదత్తం చేశారు.
- రాష్ట్రంలోని అత్యధిక భాగం సాగునీటి ప్రాజెక్టులన్నీ నిర్మించింది ఎన్టీఆర్, చంద్రబాబు ప్రభుత్వాలే.

### సంపద సృష్టి.. ఉద్యోగ కల్పనే లక్ష్యాలుగా ప్రజా రాజధాని అమరావతి

- విజన్ 2020 సైబరాబాద్‌ను సృష్టించింది. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలోని 30 లక్షల మందికి హైదరాబాద్ ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది.
- తెలంగాణ ప్రభుత్వ ఆదాయంలో 60 శాతం హైదరాబాద్ నుండే. ఈ ఆదాయంతోనే తెలంగాణలోని 117 నియోజకవర్గాల్లో అభివృద్ధికి, సంక్షేమానికి నిధులివ్వగలుగుతున్నారు.
- అలాంటి రాజధాని అవసరం నవ్యాంధ్రకు ఏర్పడింది. అందుకోసమే ప్రజా రాజధాని అమరావతి సంకల్పం.
- భూసేకరణకు ప్రభుత్వం వద్ద నిధులు లేవు. చంద్రన్న వినూత్న ఆలోచనతో లాండ్ పూలింగ్ విధానం ప్రవేశపెట్టారు.
- చంద్రన్నపై నమ్మకంతో పైసా ఖర్చు లేకుండా రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు ఇవ్వడం ప్రపంచంలోనే ప్రథమంగా నిలుస్తున్నది.
- ప్రజా రాజధాని పూర్తి అయితే 175 నియోజకవర్గాల యువతకు 21 లక్షలకు పైగా ఉద్యోగాలు, ఉపాధి కలుగుతుంది.
- రైతుల నుండి ప్రభుత్వానికి వచ్చిన మిగులు భూముల విలువ రూ.2 లక్షల కోట్ల పైమాటే. ఈ నిధులలో కొంత ఖర్చు చేసి అమరావతి నిర్మిస్తారు. మిగిలిన నిధులు 175 నియోజకవర్గాల అభివృద్ధికి ఖర్చు చేస్తారు. అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అవసరం లేదు. ఈ నిజం తెలిసి కూడా జగన్ ముఠా కావాలని నిధులన్నీ అమరావతికి ఖర్చు చేస్తున్నారని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.
- రాష్ట్ర నిధులు అమరావతికి ఖర్చు చేస్తున్నారని జగన్ ముఠా అబద్ధపు ప్రచారం చేస్తున్నది. ప్రాంతీయ చిచ్చు పెడుతున్నది. కుల విద్వేషాలు రెచ్చగొడుతున్నది.

> 16 నెలల్లోనే పట్టిసీమను నిర్మించి గోదావరి జలాలను కృష్ణానదితో అనుసంధానం చేయడం ఓ రికార్డు. పట్టిసీమవల్ల కృష్టాడెల్టాలో రూ.50 వేల కోట్ల విలువైన ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి. పట్టిసీమ వల్ల రాయలసీమకు అధికంగా సాగునీటి సరఫరా సాధ్యమైంది.



# అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

ముప్పాళ్ల/ నందిగామ (చైతన్య రథం): బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఎన్‌టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తదితరులతో కలిసి వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనకు సంబంధించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. పీఎం ఏజేఏవై నిధులు రూ.5.75 కోట్లతో వెల్లటూరు గ్రామంలో నిర్మించనున్న ఫుట్‌వేర్ తయారీ యూనిట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ నిధులు రూ.58.14 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా (గురుకులం, ఎస్‌సీ హాస్టళ్లు) 1938 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. 221 ఆదర్శ గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌వో ప్లాంట్ల ద్వారా తాగునీటి సరఫరా పథకం (హాస్టళ్లు 100, గురుకుల పాఠశాలలు-53) పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంఖుస్థాపన చేశారు.





## ఉన్నతంగా ఎదిగేందుకు

# ప్రభుత్వ భరోసా: సీఎం

### -విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల అందచేత

ముప్పాళ్ల/నందిగామ(చైతన్యరథం): బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ, ఎస్‌సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్‌సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్-ఉన్నతి వడ్డీ లేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ.3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ రూ.60వేలు కాగా.. రూ.1,80,000 విలువైన మూడు బ్యాటరీ ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ.35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ.8,500విలువైన రెండు వీల్ ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదే విధంగా రూ.3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు.

# ఎల్ వన్‌లకే ఎల్ఓఏలు

## అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలపై సీఆర్డీఏ నిర్ణయం



అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు అధ్యక్షతన శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన 46వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అవసరమైన మిగిలిన నిధులు వివిధ రూపాల్లో సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతిస్తూ అథారిటీ నిర్ణయం తీసుకుంది. అలాగే, పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా.. మిగిలిన అవసరమైన నిధులను వివిధ ఆర్థిక సంస్థల నుంచి సమీకరించేందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతినిచ్చింది. ఇక, అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ, ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అసెంబ్లీ.. బేస్‌మెంట్ +3 +వ్యూయింగ్ ఫ్లాట్‌ఫాంలు +పనోరమిక్ వ్యూ (బిల్డప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లు) నిర్మాణానికి టెండర్లలో ఎల్ వన్‌గా నిలిచిన సంస్థకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. హైకోర్టుకు సంబంధించి బేస్‌మెంట్ +జీ +7 అంతస్తులలో (బిల్టప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు.. ఎత్తు 55 మీటర్లు...) చేపట్టాల్సిన నిర్మాణానికి ఎల్ వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.









*పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. అందరికీ స్వయంగా కాఫీలు అందించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.*

# దళిత బాంధవుడు జగ్జీవన్‌రామ్





మంగళగిరి(చైతన్యరథం): పేదల పెన్నిధి, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య మాట్లాడుతూ నాడు తనతో 198మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నారని.. తనకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వమని కోరగా దళితులపై వారి అహంకారాన్ని చూపారని.. అందుకే కాంగ్రెస్‌లో దళితులకు న్యాయం జరగదని భావించిన జగ్జీవన్‌రామ్ జనతాపార్టీలోకి వెళ్లి దేశ ఉప ప్రధాని అయ్యారని తెలిపారు. నాటి(1997లో) దేశ రాజకీయ సంక్షోభ పరిస్థితుల్లో చంద్రబాబు జాతీయస్థాయిలో కీలకంగా ఉండి ఉంటే.. మా దళిత బిడ్డ.. చెప్పులు కుట్టుకునే వ్యక్తి..అంటరానివ్యక్తి అని దుష్టచతుష్టయం భావించిన జగ్జీవన్‌రామ్‌ని ప్రధానిని చేసి దళితులకు పెద్దపీట వేసేవారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న అంటరానితనం, అస్పృశ్యతను దూరం చేసి హోటల్స్‌లో ఉన్న రెండు గ్లాసుల సిద్ధాంతాన్ని తొలగించారని పేర్కొన్నారు. దేవాలయాల్లో దళితులకు ప్రవేశాన్ని

- **ఆయన కలలను టీడీపీ సాకారం చేస్తుంది**
- **పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య**
- **టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళి**

కల్పించారు. జస్టిస్ పున్నయ్య సూచించిన అంశాలను క్యాబినెట్‌లో పెట్టి దళితులకు మేలు చేశారని కొనియాడారు. దళిత బిడ్డ బాలయోగి (మాల)ని లోక్‌సభ స్పీకర్‌ను చేశారు.మరో దళితబిడ్డ కె.ఆర్.నారాయణన్ రాష్ట్రపతి అవ్వడానికి చంద్రబాబు సహకారం అందించారు. శాసనసభ స్పీకర్‌గా ప్రతిభాభారతి, మొట్టమొదటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాకి మాధవరావులను నియమించి దళితులను అగ్రస్థానంలో ఉంచారని గుర్తు చేశారు. సుప్రీంతీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపి రాష్ట్రంలో దళితులకు సమ న్యాయం చేసిన దళిత బాంధవుడు అని కొనియాడారు. అటువంటి దళిత పక్షపాతి అయిన చంద్రబాబు వెంటే ఎస్సీలందరూ నడిచి టీడీపీకి వెన్నుదన్నుగా నిలవాలని.. బడుగు బలహీన వర్గాల కోసం బాబూ జగ్జీవన్‌రామ్ కలలను నిజం చేస్తున్న టీడీపీతో కలిసి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచు మర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ మంత్రి పీతల సుజాత, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి భీమినేని వందనా దేవి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ శిరీష, రాష్ట్ర కార్యదర్శి జగదీశ్‌బాబు, ఎస్సీ నేతలు చిలక బసవయ్య, యర్రం రామారావు, ఆలూరి రాజేష్, పేరుపోగు రాజేష్, వల్లూరి కిరణ్, ఆదాం, మైన ర్‌బాబు, మందా మోహన్, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.







# శరవేగంగా పోలవరం నిర్మాణ పనులు

- **అనుకున్న సమయానికే పూర్తి చేసేలా చర్యలు**
- **నిధులను సాధించి చంద్రబాబు వేగం పెంచారు**
- **జగన్‌రెడ్డి పాలనలో ప్రాజెక్టుకు తీవ్ర నష్టం**
- **ఆ పార్టీ నాయకులకు మాట్లాడే అర్హత లేదు**
- **మాజీ మంత్రి పీతల సుజాత ధ్వజం**



మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పను లను శరవేగంగా పూర్తి చేయనున్నట్లు మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తిచేసి ప్రతి ఆయకట్టుకు నీరందించి రైతుల కళ్లల్లో సంతోషాన్ని చూడాలనేదే చంద్రబాబు ఏకైక లక్ష్యం. విభజనతో రాష్ట్రానికి చాలా నష్టం జరిగింది. అంతకంటే ఎక్కువగా వైసీపీ పాలనలో జరిగింది. 2014-19 మధ్య చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా రూ.11,762 కోట్లు పోలవరం ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారు. జగన్ హయాంలో రూ. 4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందులో 3 శాతం మాత్రమే పనులు జరిగాయి. చేసిన పనులు కూడా నాసిరకంగా జరిగాయి. తెలుగుదేశం హయాంలో 72 శాతం పనులు పూర్తయ్యా యి. వైసీపీ హయాంలో పోలవరం నిధులను పూర్తిగా దోచేశారు. వైసీపీ హయాంలో డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు. జగన్ తప్పిదం వల్లే డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినట్లు నీతిఆయోగ్ కూడా నిర్ధారించింది. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రాజధాని లేనప్ప టికీ చెట్టుకింద ఉండి పరిపాలన సాగించారు. అప్పుడు ఉద్యోగస్థులు కూడా టీడీపీకి సహకరించడం గొప్ప విషయం. పోలవరంలోని 7 ముంపు మండలాలు ఏపీలో కలపాలని రాజ్యసభ, లోక్‌సభలో పట్టుబట్టారు. బిల్ అయితేనే తప్ప తాను సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనని మొండికేశారు. రాష్ట్రంలో చంద్రబాబు అనేక సంస్కరణలు తీసుకొ చ్చారు. రైతుల కోసం, పోలవరం ముంపు నిర్వాసితుల కోసం, ముంపు మండలాల ప్రజల కోసం ఆయన పనిచేశారు.

## జగన్‌రెడ్డి గాలికొదిలేశారు

జగన్ అధికారంలోకి వచ్చాక పోలవరాన్ని రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన పనిలేదని చేతులు దులుపుకున్నారు. పోలవరం నిర్మాణాన్ని జగన్ గాలికొదిలేశారు. పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. చంద్రబాబు అధికారంలోకి రాగానే పరు గులు పెట్టించారు. కేంద్ర ప్రభుత్వం కూడా మనకు సహాయ సహకారాలు అందిస్తోంది. రూ.12,157 కోట్లు మంజూరు చేసి అందులో మొదటి విడతగా రూ.5,050 కోట్లు విడుదల చేసింది. చంద్రబాబు కేంద్రం నుంచి నిధులు తేవడంలో ఆయన కృషి, పట్టుదల, చొరవ మనకు కనిపిస్తున్నాయి. 72 శాతం పనులు దగ్గరుండి పూర్తి చేయించారు. 82 సార్లు పోలవరాన్ని పర్యటించారు. జగన్ కాకమ్మ కబుర్లు చెప్పారు తప్ప చేసిం దేమీ లేదు. జగన్ పోలవరానికి ఎన్నిసార్లు వెళ్లారో, ఏమేమి పనులు చేశారు, ఎంతమంది నిర్వాసితులను కాపాడారో చెప్పాలని ప్రశ్నించారు. డిసెంబర్ 20 కల్లా పోలవరాన్ని పూర్తి చేసేస్తామని అప్పటి వైసీపీ ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు. పర్సంటా? అరపర్సంటా? వెయిట్.. తొందరెందుకన్నా.. వెయిట్ 2021 కల్లా పూర్తి చేసేస్తామని అప్పటి మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ అంటే.. ఆ డయాఫ్రమ్ వాల్ ఏందో, ఆ క్యూసెక్కులంటే ఏందో నాకు తెలియదని, నన్నెందుకు అడిగి చంపుతారని ఆనాటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. వారి నాయకుడు జగన్ 2021 ఖరీఫ్ కల్లా రైతుల పంట పొలాలకు నీరిచ్చేస్తామని చెప్పి ఇవ్వకుండా మొత్తం పోల వరాన్ని నాశనం చేశారు. చంద్రబాబు ఒక లక్ష్యంతో, ఒక సంకల్ప బలంతో పోలవ రాన్ని పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారు. కేంద్రం అప్పట్లో పీపీఏ వద్దంటున్నప్పటికీ జగన్ రివర్స్ టెండర్‌లో వెళ్లారు. రూ.25 వేల కోట్లు రాష్ట్రానికి నష్టం కలిగించారు. నదుల సంధానానికి పోలవరం గుండెలాంటిది. అటువంటి పోలవరం విషయంలో జగన్ క్షమించరాని నేరం చేశారు. పోలవరం నిర్మాణంలో జాప్యం కారణంగా ఆనాడు రూ.40 వేల కోట్ల పంట నష్టం జరిగింది. బిల్లులు చెల్లిం చని కారణంగా కాంట్రాక్టర్లు ఇబ్బందుల పాలయ్యారు. బకాయిలు చెల్లించడానికి కూటమి ప్రభుత్వం ముందు కొచ్చింది. త్వరితగతిన పోలవరం ప్రాజెక్టును పూర్తిచే స్తాం. అనుకున్న సమయానికి ప్రతి ఎకరాకి నీరందించేందుకు కృషి చేస్తాం. వైసీపీ పాలకుల స్వార్థ రాజకీయాల కోసం పోలవరం ప్రాజెక్టును, రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టిన చరిత్ర వైసీపీది. అందుకే వైసీపీ నాయకులు చరిత్ర హీనులుగా నిలిచారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్యాయం చేసిన వైసీపీకి పోలవరం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని హితవుపలికారు.

చైతన్యరథం

# మైనార్టీలకు జగన్‌రెడ్డి వెన్నుపోటు

- లోక్‌సభ, రాజ్యసభలో డబుల్ గేమ్
- వక్ఫ్ బిల్లుపై వైసీపీ డ్రామాలు
- పార్టీలో ఉన్న వారు బయటకురావాలి
- మైనార్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం
- సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): మైనార్టీల అభ్యున్నతి కోసం టీడీపీ పనిచేస్తుంటే.. రాజకీ య లబ్ధి కోసం అసత్యాలు, వక్ఫ్ బిల్లుపై తప్పుడు ప్రచారాన్ని చేస్తూ వైసీపీ వీధి నాటకా లు ఆడుతోందని సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతం పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నం వైసీపీ చేస్తుందని, మైనార్టీలకు వాస్తవాలు చెప్పేందుకే ఈ ప్రెస్‌మీట్ నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. వక్ఫ్ బిల్లు పార్లమెంట్‌లో పెట్టబోతున్నామని చెప్పిన రోజు అర్ధ రాత్రి ఒంటి గంట వరకు సీఎం చంద్రబాబు, లోకేష్ ఎంపీలతో మాట్లాడారు. మైనార్టీల హక్కుల కోసం కృషి చేయాలన్న అంశంపై చర్చించారు. నేషనల్ మీడియా అనేక సార్లు ఫోన్ చేశారు. కచ్చితంగా బిల్లులో మూడు సవరణలు చేస్తేనే సపోర్ట్ చేస్తామని చెప్పారు. మైనార్టీలకు వ్యతిరేకంగా ఈ బిల్లు ఉంటే మద్దతు ఇచ్చేది లేదని తెలిపారు. టీడీపీ సూచించిన విధంగా మూడు సవరణలు చేయడం వల్లే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు టీడీపీ లోక్‌సభ, రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసిందని తెలిపారు. చెప్పిన విధంగా ముస్లింలకు సంబంధించిన సవరణలను ప్రతిపాదించాం. జేపీసీకి పంపించి ఓకే చేయిం చాం. బిల్లులో సవరణలు చేయాలని మొట్టమొదట టీడీపీనే ప్రతిపాదించింది. వక్ఫ్ బిల్లుపై జేపీసీ 38 సార్లు సమావేశం నిర్వహించి 97 లక్షల అప్లికేషన్లు తీసుకుంది. 25 స్టేట్ వక్ఫ్ బోర్డులతో మాట్లాడింది. టీడీపీ ఎంపీలు మూడు ముఖ్యమైన సవరణలను ప్రతిపాదించాం. 100 శాతం సమావేశాల్లో టీడీపీ ఎంపీలు పాల్గొన్నారు. వైసీపీ ఎంపీలు మాత్రం 47 శాతం కూడా సమావేశంలో పాల్గొనలేదు. ముస్లింలకు సంబంధించిన ఎటువంటి ప్రతిపాదనలు వక్ఫ్ బిల్లులో చేర్చమని చెప్పలేదు. ప్రస్తుతం ఉన్న వక్ఫ్ భూములు అన్ని యథాస్థితిలోనే ఉంటాయి. కలెక్టర్ కన్నా పెద్ద ర్యాంకు ఉన్న అధికారిని నియమించి వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తాం. ముస్లిమేతరులకు వక్ఫ్ బిల్లులో చోటు ఇవ్వకూ డదని ప్రతిపాదించి అంగీకరించేలా చేశాం. వైసీపీ మైనార్టీలను నమ్మించి మోసం చేసింది. వైసీపీ చేసిన మోసాన్ని ముస్లిం సోదరులు గమనించాలని కోరారు. గతంలో సీఏఏ వచ్చినప్పుడు జగన్ తప్పుడు ప్రచారం చేశాడు. తర్వాత పార్లమెంట్‌లో వెళ్లి సీఏఏకు అనుకూలంగా ఓటు వేశారు. ఈసారి నమ్మకద్రోహం చేశాడు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లుపై మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారు. వ్యతిరేకంగా ఓటు వేస్తామని అనుకూలంగా ఓటు వేశారు. ఎటువంటి సవరణలు కోరలేదనే విషయం మైనార్టీలు గమనించాలని కోరారు. కొంతమంది ఎంపీలు వక్ఫ్




బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారని వైసీపీ ఒప్పుకుంది. ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. వైసీపీపై మైనార్టీలు తిరుగుబాటు చేయాలి..వైసీపీలో ఉన్న మైనార్టీలు ఆ పార్టీని వీడాలి. 2006లో సచార్ కమిటీ 12వేల కోట్ల ఆదాయం వక్ఫ్ ఆస్తుల ద్వారా వస్తుందని తెలిపింది. ఇప్పుడు రూ.55 నుంచి రూ.60వేల కోట్లు వక్ఫ్ బోర్డు ద్వారా రావాల్సింది ఉంది. కానీ రాలేదు.. మైనార్టీలు జగన్‌రెడ్డిని ప్రశ్నించాలి. ముస్లింలకు తెలుగుదేశం పార్టీ భరోసా ఇచ్చింది. రాష్ట్రంలో ఉన్న 65 వేల వక్ఫ్ ఆస్తుల్లో 50 శాతం భూములు వైసీపీ హయాం లో కబ్జాకు గురయ్యాయి. దీనికి ఎవరు జవాబు చెబుతారని ప్రశ్నిస్తున్నాం. మైనార్టీలపై వైసీపీకి చిత్తశుద్ధి లేదు..టీడీపీ వారి అభివృద్ధి కోసం పనిచేస్తోంది. బడ్జెట్‌లో మైనార్టీలకు రూ.5,434 కోట్లు కేటాయించాం. పాత వక్ఫ్ బోర్డు తప్పుల తడకగా ఉంటే జీఓ 43 రద్దు చేసి కొత్త బోర్డును ఏర్పాటు చేశాం. 100 రోజుల్లో 162 కేసులు పరిష్కరించాం. గత 40 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో దేశంలోనే తొలిసారి ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను 1985లో ఏర్పాటు చేశాం. ఉర్దూ భాషను రెండో భాషగా గుర్తించాం. హైదరాబాద్‌లో ఉర్దూ వర్సిటీని నిర్మించాం. విభజిత రాష్ట్రంలో కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశాం. రూ.100 కోట్లు కేటాయించాం. సుమారుగా 7,500 మదర్సాలను కట్టించాం. 2014 నుంచి 2019లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశాం. 10 లక్షల మందికి రంజాన్ తోఫా ఇచ్చాం. ముస్లిం యువతకు విదేశీ విద్యా పథకం ఇచ్చాం. ఇమామ్ మౌజమ్‌లకు రూ.45 కోట్లు విడుదల చేశాం. వైసీపీలా మాటలు చెప్పే పార్టీ తమది కాదని, చేతల్లో చేసి చూపిస్తున్నామని హితవుపలికారు. చంద్రబాబు ముస్లింల అభ్యున్నతి కోసం వారి సమాజ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. వైసీపీకి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని మైనార్టీలు గుర్తించారు. చంద్రబాబు, లోకేష్ వారికి అండగా ఉన్నారు..ధైర్యంగా ఉండాలని కోరారు. వక్ఫ్ బిల్లుపై ఏ విధమైన భయాలు అవసరం లేదని, మైనార్టీల హక్కులను కాపాడతారని స్పష్టం చేశారు.

# భూకబ్జాలు.. బెదిరింపులు

- ప్రజావినతుల్లో ఫిర్యాదుల వెల్లువ
- న్యాయం చేయాలని బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన పీతల సుజాత, బొరగం

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం వివిధ సమస్య లపై తరలి వచ్చిన అర్జీదారుల నుంచి మాజీ మంత్రి పీతల సుజాత, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. సం బంధిత అధికారులకు ఫోన్లు చేసి ఆయా సమస్యలను తెలియజేసి వెంటనే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.

– చరణ్, రాజేష్‌లు తమ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని చిత్తూరు జిల్లా యాదమరి మండలం యోర్ధానపల్లి గ్రామానికి చెందిన ఎం.వెంకటేశులు ఫిర్యాదు చేశాడు. వారి నుంచి తమకు ప్రాణహాని ఉందని.. దయచేసి తమకు రక్షణ కల్పించాలని వినతిపత్రం ఇచ్చారు.

– తన భూమిని కబ్జా చేయడమే కాకుండా.. చంపుతామని బెదిరిస్తున్నారని, స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని పల్నాడు జిల్లా పెదకూ రపా డు మండలం జలాల్‌పురం గ్రామానికి చందిన పువ్వాడ వెంటేశ్వరరావు అర్జీ ఇచ్చి వాపో యాడు. నాగభైరవ, హరికృష్ణ అనే వ్యక్తుల నుంచి తన భూమిని విడిపించాలని వాపోయాడు.



– నల్లా గోపీనాథ్ అనే వ్యక్తి వద్ద తాము డబ్బు ఇచ్చి భూమి కొనుగోలు చేశామని.. తర్వాత భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఏలూరు జిల్లా ఉం గుటూరు మండలం అక్కుపల్లి గోకవరం గ్రామానికి చెందిన నెక్కంటి కృష్ణారావు ఫిర్యాదు చేశాడు. దయఉంచి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

– తన అన్న ఆస్తిలో ఆయన వాటా అమ్ముకుని మళ్లీ తన వాటాను అక్రమంగా ఆయన పేరుపై ఎక్కించుకున్నాడని ఏలూరు జిల్లా చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన పండు తిరుపతి దాసు ఫిర్యాదు చేశారు. దీనికి అధికారులు సహకా రం అందించారని.. దయచేసి తనకు న్యాయం జరిగేలా చూసి తనకు రావాల్సిన వాటా ను తనకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

– ముగ్గురు అన్నదమ్ములమైన తమకు పెద్దల నుంచి వచ్చిన ఆస్తిని తమకు తెలియ కుండా మూడో వాడు తమ తల్లిని రిజిస్ట్రేషన్ ఆఫీసుకు తీసుకెళ్లి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని కర్నూలు జిల్లా సి.బెలగల్ మండలం కంబదహాల్ గ్రామానికి చెందిన అన్నదమ్ముల్లో ఒకరైన కురువ మల్లికార్జున ఫిర్యాదు చేశారు. దాన్ని రద్దు చేసి ఆస్తి సమానంగా వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.

– తన స్థలాన్ని కబ్జా చేశారని.. రెండుసార్లు కలెక్టరేట్‌లో అర్జీ పెట్టుకున్నా.. తనకు ఎటువంటి న్యాయం జరగలేదని పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన చల్లా శివకుమార్ తెలిపాడు. తన స్థలాన్ని కబ్జా నుంచి విడిపించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.







# ఇది రైతుల మేలుకోరే ప్రభుత్వం

- రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- తూర్పుగోదావరి జిల్లాలో రబీ ధాన్యం సేకరణ లక్ష్యం పెంపు
- ధాన్యం కొనుగోలు స్లాట్ బుకింగ్ కోసం వాట్సాప్ నెంబర్: 7337359375
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్



నిడదవోలు (చైతన్యరథం): రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనే దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం సాయంత్రం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజక వర్గం ఉండ్రాజవరం మండలం మోర్త గ్రామం లో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడుతో కలిసి మంత్రి దుర్గేష్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తొలుత రైతు సేవా కేంద్రం వద్ద డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి దుర్గేష్ నివాళు లర్పించారు. అనంతరం ధాన్యం బస్తాల ట్రాక్టర్ ను నడిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ను వివరించారు. రైతులకు తాము పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కంటే అధిక ధర లభిస్తే నచ్చిన చోట అమ్ముకోవచ్చని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 2 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.50 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామన్నారు. ఇందుకు ఇప్పటికే పౌర సరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అంగీ కారం తెలిపారని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంతో రైతులంతా సంతోషంగా ఉన్నట్లు గమనించానన్నారు. గతంలో రైతులు ధాన్యం అమ్మిన తరువాత నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో నగదు పడని సందర్భం చూశామన్నారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులను అధిగమించి కూటమి ప్రభుత్వం కేవలం 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. ధాన్యం తేమశాతం విషయంలో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, అటు ఇటుగా ఎలా ఉన్నా సేకరించాలని అధికారులకు సూచించినట్లు తెలిపామన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు వచ్చే రైతులను వేచిఉండేలా చేయవద్దని ఆదేశించామన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతు వెంటనే అమ్ముకునే సౌకర్యాన్ని కల్పించామన్నారు. మిల్లర్లకు గోనె సంచుల కొనుగోలుకు ప్రభుత్వం ఒక్కో సంచికి రూ.3.75 ఇస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యతలేని సంచులను ఇవ్వొద్దని హెచ్చరించామన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక పరిస్థితులు వెంటాడుతున్నప్పటికీ కూడా రైతుల పక్షపాతి ప్రభుత్వం కనుక గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1600 కోట్లకు పైగా ధాన్యం బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ప్రపంచంలో వచ్చిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనలో వినియోగించి సామాన్య ప్రజలకు ఎలా మేలు చేయాలని ఆలోచించే నాయకుడు చంద్రబాబు అని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ ను వినియోగంలోకి తీసుకొచ్చారన్నారు. అందులో భాటగంగా రాష్ట్రంలో ఆన్లైన్ లో ధాన్యం కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టారని వివరించారు. అందులో భాగంగా రైతులు ఇంట్లోనే కూర్చొని తమ ఫోన్‌లో వాట్సాప్ నుండి 7337359375 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ చేస్తే తమకు కావాల్సిన సమాచారం, సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రైతులకు ఎటువంటి సమస్య లేకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ కోసం మిల్లర్లు సరఫరా చేసే గన్నీ బ్యాగులు నాణ్యత ప్రమాణాలు పాటించాలనే ఉద్దేశ్యంతో గన్ని బ్యాగులపై ఆయా మిల్లర్ల క్యూ ఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఇన్చార్జి డీఎస్‌వో ఎస్ భాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పౌర సరఫరాల, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ఐదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోని..

## వైసీపీ నాయకులను నిలదీయండి

- మంత్రి రామానాయుడు పిలుపు

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో గత వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోని వైసీపీ నాయకులు నేడు మొసలి కన్నీరు కారుస్తూ వస్తే నిలదీయాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడని విమర్శించారు. పంట కాలువలు, మురుగు కాలువల్లో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు కూడా చేపట్టలేదన్నారు. లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి నిర్వహణ పనులు కూడా చేయలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు. జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందించనుందన్నారు.

# నీ అరెస్టుకు వారెంట్ చాలు.. దమ్ము అవసరం లేదు

- మాజీ మంత్రి రోజాకు శాప్ ఛైర్మన్ రవినాయుడు స్ట్రాంగ్ వార్నింగ్
- రోజా త్వరలో శ్రీకృష్ణజన్మస్థానానికి వెళ్లడం ఖాయం
- సీఎం చంద్రబాబును విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- జగన్ వీకెండ్ పొలిటీషియన్
- విద్యుత్ ఛార్జీల పెంపుపై చర్చకు సిద్ధం




తిరుపతి (చైతన్యరథం): మాజీ మంత్రి రోజాను అరెస్ట్ చేయటానికి దమ్ము అవసరం లేదని, వారెంట్ ఉంటే సరిపోతుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో రవినాయుడు మాట్లా డుతూ అమ్మా రోజా.. నిన్ను అరెస్టు చేయడానికి దమ్ము అవసరం లేదు, వారెంట్ ఉంటే సరిపోతుంది.. దమ్ముంటే అరెస్టు చేసుకో అని పదేపదే నువ్వు ప్రగల్భాలు పలకాల్సిన పనిలేదు.. కొంచెం ఓపికపట్టు మంత్రిగా నువ్వెంత అవినీతికి పాల్పడ్డావో ఆధారాలతో సహా చిట్టా సిద్ధమవుతోందని హెచ్చరించారు. పేదప్రజలు, పేద క్రీడాకారుల సొమ్మును అక్రమంగా కాజేసి దమ్ముంటే అరెస్టు చేసుకోమంటే నువ్వు చేసిన తప్పులు సరైపోతా యనుకుంటున్నావా అంటూ ఘాటుగా విమర్శించారు. మేము ఆధారాలు చూపిస్తున్నాం కదా దమ్ముంటే నువ్వు తప్పు చేయలేదని ఆధారాలు చూపించాలని సవాల్ చేశారు. రోజా మోసం చేసింది కేవలం ఒక్కరో ఇద్దరో కాదని, ఒలింపిక్స్‌లో రాణించాలనుకుని తపనపడే క్రీడాకారులకు చెందిన రూ.119 కోట్లను కాజేశారన్నారు. వాటితో మీరెక్కడెక్కడ నెక్లెస్‌లు, బంగ్లాలు, కార్లు కొన్నారో అవన్నీ కూడా క్రీడాకారులకు చెందిన డబ్బులేనని, అదంతా కూడా రాబట్టి క్రీడాకారులకు అందజేస్తామన్నారు. రోజా త్వరలోనే శ్రీకృష్ణజన్మస్థానానికి కచ్చితంగా వెళ్తారన్నారు. నోరేసుకుని రంకెలేస్తే భయపడేవారెవరూ ఇక్కడ లేరని, రోజా నోటి దురుసు కారణంగానే జగన్ 11 సీట్లకు పరిమితమయ్యారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుని ఏకవచనంతో మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సజ్జల, లేదంటే తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే స్క్రిప్ట్ చదివేస్తే నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలెవరూలేరని మండిపడ్డారు. రోజా చెన్నైలో ఉండి తమిళ్ ఛానెల్, మీ పార్టీ అధినేత బెంగళూరులో ఉండి కన్నడ ఛానెల్ చూస్తే రాష్ట్రంలో మేమెంతా అభివృద్ధి చేశామో, ఎన్ని సంస్కరణలో తీసుకొచ్చామో ఎలా తెలుస్తుందని దుయ్యబట్టారు.

**జగన్ ఒక వీకెండ్ పొలిటీషియన్..**

జగన్ ఒక వీకెండ్ పొలిటీషియన్ అనే విషయం అందరికీ తెలుసని, అక్కడే ఉండి వ్యాపారాలు చూసుకోవచ్చు కదా అంటూ రవినాయుడు హితవు పలికారు. మీకు వెయ్యి రూపాయలు పింఛను పెంచడానికే 5 సంవత్సరాల పట్టిందని, చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన రోజే పూర్తిస్థాయిలో పింఛన్ పెంచారన్నారు. ఈ వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఇప్పటికే ఉచిత సిలిండర్లు, రైతులకు సబ్సిడీలు, విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామన్నారు. మీ నాయకుడు జగన్ ఫీజు రీయింబర్సుమెంటు బకాయిలు పెట్టిపోతే వాటిని మేము తీరుస్తున్నామని, మీ దెబ్బకు పారిపోయిన పరిశ్రమలన్నింటినీ వెనక్కితీసుకొచ్చి శంకుస్థాపనలకు శ్రీకారం చుడుతున్నామని వివరించారు. ఇవన్నీ మీ కళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నోరుందని ఇష్టానుసారం వాగితే దానికి తగ్గట్టే పరిణామాలుంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజాను అరెస్టు చేయడానికి దమ్ము, మగతనం అవసరం లేదని, ఆమె చేసిన అవినీతికి సంబంధించి ఆధారాలు చాలన్నారు.

***తిరుపతి వైసీపీలో పగటి వేషగాళ్లు..***

తిరుపతి వైసీపీలో పగటి వేషగాళ్లు ఎక్కువయ్యారని, గత రెండు నెలల నుంచి రాష్ట్రం ఏదో అయిపోతుందన్నట్లుగా వీరంగం చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరణి శ్రీనివాసులుపై చిత్తుగా ఓడిపోయిన భూమన అభినయరెడ్డి వేషాలు వేయడమే కాదు కొంచెం నాలెడ్జ్ కూడా పెంచుకోవాలని రవినాయుడు ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు కరెంటు చార్జీలు పెంచిందో చర్చకు మీరు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మా దగ్గర పూర్తి ఆధారాలున్నాయని, అసెంబ్లీ సాక్షిగా మీ ఎమ్మెల్సీలు అడిగితేనే మా విద్యాశాఖమంత్రి కరెంటు చార్జీలు పెంచబోమని స్పష్టంగా చెప్పిన సంగతి మీకు తెలియదా అంటూ మండిపడ్డారు. మీ ఇంటికి కూడా దీనికి సంబంధించిన వివరాలను పంపిస్తామన్నారు. మీ దరిద్రపు పాలనలో ఏయే సంవత్సరాల్లో అడ్డదిడ్డంగా విద్యుత్ ఛార్జీలు పెంచారో మా దగ్గర పూర్తి ఆధారాలున్నాయన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు పగటివేషాలు వేస్తే ఊరుకునేవారెవరూ లేరన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో రాజకీయ విలువలు పెంచాలనే సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. తిరుపతిలో మీరు చేసిన అకృత్యాలు, అక్రమాలు, కబ్జాలకు లెక్కేలేదన్నారు. మీరా సీఎం, డిప్యూటీ సీఎంలను అడ్డుకునేది అని రవినాయుడు మండిపడ్డారు. టీడీఆర్ బాండ్లకు సంబంధించి విచారణ జరుగుతుందని, మీకు దమ్ముంటే అక్కడకు వచ్చి మాట్లాడాలన్నారు. మున్సిపల్ అడిషనల్ కమిషనర్‌ను అడ్డుపెట్టుకుని అభినయ్‌రెడ్డి ఎన్ని ఉద్యోగాలు వేయించుకున్నారో తెలియదనుకుంటున్నారా అని ప్రశ్నించారు. మున్సిపల్ సిబ్బంది అండదండలతో, పోలీసుల సహకారంతో విర్రవీగిన మీకు తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

***శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సుపై అక్కసెందుకు?***

తిరుపతిలో అనేక విద్యా సముదాయాలున్నాయని, ఇక్కడ క్రీడావసతులను కల్పించాలని 2001లోనే అప్పటి కలెక్టర్ టీటీడీకి రూ.4కోట్లతో అంచనాలు సమర్పించి ఒప్పందం చేసుకున్నారన్నారు. టీటీడీ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగుల కోసం శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు ఈ నిధులను వినియోగించాలని ఒప్పందంలో ఉందన్నారు. మీరు టీటీడీ సొమ్మును కాజేస్తున్నారనే ఆనాడు భానుప్రకాష్‌రెడ్డి అడ్డుపడ్డారన్నారు. మీకు ఆయన సమాధానం చెప్పాలా అంటూ ధ్వజమెత్తారు. శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మించిందే టీటీడీ అని వివరించారు. ప్రతీ ఏటా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సుకు టీటీడీ నిధులు కేటాయించాలని ఒప్పందం కూడా జరిగిందన్నారు. 2012-14లో ఎల్వీ సుబ్రహ్మణ్యం రూ.73 లక్షలతో మరమ్మతులకు టీటీడీతో ఒప్పందం చేశారన్నారు. పద్మావతి ఆర్ట్స్ కళాశాలలో హాకీ అకాడమీ ఉండేదని, ఇక్కడ శిక్షణ తీసుకునే మన బిడ్డ రజనీ ఒలింపిక్స్‌లో రెండుసార్లు పోటీ చేసిందన్నారు. ఇదంతా కూడా టీటీడీ సహకారమేనన్నారు. ఇదంతా తెలియకుండా టీటీడీ ఎందుకు నిధులు కేటాయించిందని అడగడం అవివేకమన్నారు. ఇప్పుడు మీ కన్ను శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సు మీద పడిందన్న విషయం అందరికీ తెలుసన్నారు. తిరుపతి క్రీడాకారుల ప్రయోజనార్థం టీటీడీ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తే పాలకమండలి కూడా ఏకీభవించి రూ.కోటి మంజూరు చేస్తే మీకెందుకు అంత అక్కసని తీవ్రస్థాయిలో విమర్శించారు. తిరుపతి యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేయడమే అభినయ్‌రెడ్డి పన్నాగమని, తిరుపతిలో క్రీడాకారులను లేకుండా చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. దీనిపై తిరుపతి యువత, క్రీడాకారులు కూడా ఆలోచన చేయాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ, లాండ్ ఆర్డర్ అధికారులు సమర్థవంతంగా పనిచేసి వైసీపీ అరాచకాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విధేయుతకు పట్టం... పార్టీ సీనియర్ నేతకు దక్కిన గౌరవం

పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మండలంలోని దేవవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దేవర సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే వుంటూ అధిష్ఠానానికి విధేయుడుగా వుంటున్న ఆయనకు చాలా కాలం తరువాత నామినేటెడ్ పదవి లభించింది. మండల వ్యవస్థ ఏర్పడిన తరువాత 1987లో ఎంపీపీ పదవికి తొలిసారి జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో ఆయన నక్కపల్లి మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నియ్యారు. తరువాత తరువాత 2013లో దేవవరం పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. పార్టీ పరంగా తెలుగుయువత జిల్లా అధ్యక్షుడిగా, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా, టీడీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీకి నిబద్ధత గల నేతగా గుర్తింపు పొందారు. కామర్స్‌లో మాస్టర్స్ చేసిన సత్యనారాయణ జిల్లా గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం చైర్మన్‌గా సుమారు రెండు దశాబ్దాలపాటు సేవలు అందించారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన వంగలపూడి అనిత సిఫారసుతో యాదవ సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత, పలువురు నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# 5 రోజులైనా అందని పెన్షన్ డబ్బులు.. అసలేం జరిగిందని ఆరాతీయగా..



నెలకోసారి వచ్చే ప్రభుత్వ పెన్షన్ డబ్బుల కోసం ఓ గ్రామంలోని వృద్ధులు, దివ్యాంగులు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు పంచుతారో అంటూ సచివాలయం చుట్టూ తిరుగుతున్నారు.. ఒకటో తేదీ దాటింది.. అయినా ప్రభుత్వ పెన్షన్ రాలేదు.. దీంతో మరునాడే వస్తుందిలే అనుకుంటూ వేయి కళ్ళతో ఎదురుచూసినా నిరాశే ఎదురైంది.. అలా ఐదురోజులు గడిచిపోయాయి.. నెలనెలా ఒకటో తేదీ నాటికే అందరికీ పెన్షన్ అందేది.. కానీ.. రోజులు గడుస్తున్నా అందకపోయేసరికి.. ఆందోళనలో పడ్డారు. ఏం జరిగి ఉంటుందా అని ఆరా తీస్తే.. అసలు విషయం తెలుసుకొని అందరూ ముక్కున వేలేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం తాజంగి గ్రామ సచివాలయం-2 పరిధిలో చెరువు వీధి గ్రామం. అక్కడ చాలామంది వృద్ధులు, దివ్యాంగ గిరిజనులు నివసిస్తున్నారు. వారందరికీ ప్రతినెలా పెన్షన్ ఒకటో తేదీ నాటికి అందేది. ఇంటికి వచ్చి మరి పెన్షన్ అందించేవారు. కానీ ఈసారి సకాలంలో పెన్షన్ చేతికి అందలేదు. ఒకరోజు ఆలస్యమైనా మరుసటి రోజు వచ్చేస్తుందని అనుకున్నారు అంతా. కానీ రోజులు గడుస్తున్నాయి.. ఐదో తేదీ వరకు పెన్షన్ చేతికి అందలేదు. దీంతో ఆ పెన్షన్ పైనే ఆధారపడ్డ చాలా మంది పేదలు, వృద్ధులు ఇప్పుడు అర్థాకలితో అలమటించే పరిస్థితి ఏర్పడింది.

అసలు విషయం ఏంటంటే.. తాజంగి గ్రామ సచివాలయం 2లో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్ సాగిన రవికుమార్.. ప్రతినెలా తన పరిధిలో ఉన్న 54 మంది లబ్ధిదారులకు సంబంధించిన పెన్షన్ నగదును వెల్ఫేర్ అసిస్టెంట్ నుంచి తీసుకుంటూ ఉంటాడు. అలాగే ఈ నెలకు సంబంధించిన పెన్షన్స్ 2.47 లక్షలు మార్చి 29న వెల్ఫేర్ అసిస్టెంట్ ఫామిలీ చిలకమ్మ అందజేసింది. అయితే ఏప్రిల్ ఒకటో తేదీన 14 మంది లబ్ధిదారులకు మాత్రమే 58,000 పెన్షన్ పంపిణీ చేశాడు సర్వేయర్ రవికుమార్. మరో నలభై మంది వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్ పంపిణీ చేయకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దీంతో లబ్ధిదారులు పంచాయతీ కార్యాలయానికి ఈనెల రెండో తేదీన వెళ్లారు. అధికారులు అప్రమత్తమయ్యారు. మూడో తేదీ వరకు సర్వేయర్ రవికుమార్ జాడ తెలియలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసారు అధికారులు. ఈ విషయం తెలుసుకున్న సర్వేయర్ రవికుమార్.. రెండు విడతల్లో నగదు చెల్లిస్తానని అంగీకరానికి వచ్చాడు. ఫిర్యాదు చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్ చిలకమ్మకు నగదు తిరిగి చెల్లించేందుకు పోలీసుల సమక్షంలో ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో లక్ష రూపాయలు అందించాడు. మిగతా సొమ్ము కూడా త్వరలోనే అందిస్తానని పోలీసుల ముందు చెప్పాడు..

అసలు విషయం ఇదేనా..!

పెన్షన్ సొమ్మును చెల్లించాలని గత నెల 29 అని వెల్ఫేర్ ఆఫీసర్ సర్వేయర్ కు 2.46 లక్షల నగదును అందజేశారు. ఆ తర్వాత అందులో 58 వేల పెన్షన్ మాత్రమే పంపిణీ చేశాడు సర్వేయర్ రవికుమార్. మిగతా సొమ్ము ఏమైంది అని స్థానికంగా ఆరాతీస్తే.. అదే రోజు గ్రామ దేవత జాతర జరిగింది. అక్కడ జూదమాడుతూ కొంతమందికి కనిపించాడు రవికుమార్.. అందులోనే మిగిలిన పెన్షన్ సొమ్ము అంతా కోల్పోయి ఉంటాడని చర్చ ఇప్పుడూ జోరుగా సాగుతోంది. ఆ తర్వాత చేతిలో నగదు లేక రెండు రోజులపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు రవికుమార్. అయితే తాను పెన్షన్ సొమ్మును సొంతానికి వినియోగించుకున్నానని అంగీకరించాడు సర్వేయర్ రవికుమార్. ఆ సొమ్మంతా రెండు విడుతలలోనే తిరిగి అధికారులకు ఇచ్చేసాను అని చెబుతున్నాడు. అయితే పెన్షన్ సొమ్ము సొంతానికి వినియోగించుకుని సకాలంలో లబ్ధిదారులకు ఇవ్వని కారణంగా అధికారులు ఆగ్రహంతో ఉన్నారు. శాఖా పరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సర్వేయర్ రవికుమార్ కు షోకాజ్ నోటీసులు సైతం జారీ చేశారు.

# విశాఖ తీరంలో అమెరికా యుద్ధ నౌకలు



ఇండో-పసిఫిక్ ప్రాంత భద్రతకు దిక్సూచిగా భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహిస్తున్న 'టైగర్ ట్రయాంఫ్-2025' విన్యాసాల్లో భాగంగా అమెరికా యుద్ధ నౌకలు విశాఖ తీరానికి వచ్చాయి. ఈ నెల 7వ తేదీ వరకూ హార్బర్ ఫేజ్ విన్యాసాలు ఉంటాయి. అమెరికా యుద్ధ నౌకల సందర్శనకు శుక్రవారం వివిధ రంగాల ప్రతినిధులకు అనుమతించారు. విశాఖ పోర్టు వద్ద అమెరికాకి చెందిన యూఎస్ఎస్-కంస్టాక్, యూఎస్ఎస్ రాల్ఫ్ జాన్సన్ -144 నౌకల ప్రత్యేకతలను కమాండర్లు బైరాన్‌స్టాక్స్, జాక్ సీజర్ వివరించారు. ఈ నౌకల ఏ విధంగా పని చేస్తాయి, గతంలో అందించిన సేవల గురించి తెలిపారు. ఆయా నౌకల్లో నేవిగేషన్, రాడార్ వ్యవస్థ, కెప్టెన్ ఛాంబర్, క్యాంటీన్, గదులు, యుద్ధ విభాగాలపై సమగ్రంగా యూఎస్ అధికారులు వివరించారు. మరో వైపు ఈఎన్‌సీలో భారత్-అమెరికా దేశాల ప్రతినిధులు పలు అంశాలపై చర్చించారు. యూఎస్ఎస్-కంస్టాక్ నౌక యుద్ధ సమయంలోనే కాకుండా విపత్తుల సమయంలో ఎలా సహాయ కార్యక్రమాలు చేపడుతుందో వివరించారు. ఈ నౌకలో భారీ హోవర్‌క్రాఫ్ట్‌లు, యుద్ధ ట్యాంకులు, యుద్ధ హెలికాప్టర్ల నిర్వహణ ఎలా ఉంటుందో తెలిపారు. అత్యాధునిక ఆయుధాలను వినియోగించి శత్రువులను ఏ విధంగా ఎదుర్కొంటారో ఓ ప్రదర్శన ద్వారా చూపించారు. సుదూర లక్ష్యాల మీద దాడి చేసే లాంచర్లు గురించి కూడా వివరించారు. అమెరికా నౌకాదళంలో యూఎస్ఎస్ రాల్ఫ్ జాన్సన్-144కు విధ్వంసకర యుద్ధ నౌకగా పేరుంది. సముద్రం, వాయుమార్గం, భూభాగంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల క్షిపణులను కలిగి ఉండటం దీని ప్రత్యేకతగా పేర్కొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





పార్వతీపురం (చైతన్యరథం): బాబు జగ్జీవన్ రాం జీవిత చరిత్రను పాఠ్యాంశంగా తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర వ్యాఖ్యానించారు. శనివారం సీతానగరం మండలం లచ్చయ్యపేట గ్రామం వద్ద బాబు జగ్జీవన్ రాం విగ్రహాన్ని శనివారం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆవిష్కరణ చేశారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ అమలు చేసిన చట్టాలు నేటికీ స్థిరంగా నిలిచాయన్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన యుద్ధంలో ఆయన రక్షణశాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పటికీ, సైనికులతో కలిసి గడిపి వారిలో స్ఫూర్తి నింపి విజయం సాధించేందుకు తనవంతు కృషి చేశారన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఎన్నో సంస్కరణ తీసుకువచ్చి దేశ అభివృద్ధికి కృషి చేశారన్నారు. 75 సంవత్సరాల భారత చరిత్రలో 55 సంవత్సరాలు పాటు ఈయన పార్లమెంటేరియన్‌గా కొనసాగడం విశేషమన్నారు. ఈయన చరిత్ర ప్రతీ భారతీయుడు చదవాలని, ఈయన పేరిట ప్రత్యేక పుస్తకాన్ని ప్రభుత్వం ముద్రించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తాను తీసుకువెళ్తామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరిట ఎన్నో పుస్తకాలను, వీడియాలను, సినిమాలను తీసిన ప్రభుత్వాలు బాబు జగజ్జీవన్ రావు గురించి ఈ తరహా పుస్తకాలు, వీడియోలు, సినిమాలు తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

## • ఏపీకి మరో కానుక ప్రకటించిన కేంద్రం



కేంద్ర ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ మరో కానుక ప్రకటించింది. త్వరలోనే 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందించేందుకు ఆమోదం తెలిపింది. పీఎం-ఇ-బస్ సేవా పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర సర్కార్ ప్రవేశపెడుతోంది. మొత్తం 20 వేల కోట్లతో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో తీసుకొస్తోంది. వివిధ రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా వీటిని నడపనున్నారు. ఈ పథకాన్ని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ పర్యవేక్షిస్తుంది. ఆందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 11 ప్రధాన నగరాలు ఈ పథకానికి అర్హత సాధించాయి. ఈ 11 నగరాల్లో మొత్తం 1,050 ఎలక్ట్రిక్ బస్సులను అందించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. పూణేకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ టెండర్ దక్కించుకుంది. తొలి దశలో వస్తున్న 750 బస్సుల్లో 100 బస్సులు విశాఖపట్నంకు మంజూరు కాగా అందులో 50 సింహపురి డిపోకు, 50 గాజువాక డిపోకు కేటాయించారు. విజయవాడకు మరో 100 బస్సులు కేటాయించారు. గుంటూరుకు 100 బస్సులు, నెల్లూరుకు 100, కర్నూలుకు 50 బస్సులు వస్తున్నాయి. ఇక కాకినాడ, రాజమండ్రి, కడప, అనంతపురం డిపోలకు 50 బస్సుల చొప్పున మంజూరయ్యాయి. తిరుపతి, మంగళగిరి డిపోలకు చెరో 50 బస్సుల కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లను ఆయా డిపోల్లోనే ఏర్పాటు చేయనున్నారు.

ఈ బస్సుల్లో రెండు కేటగిరీలున్నాయి. ఒకటి 12 మీటర్ల పొడవు, మరొకటి 9 మీటర్ల పొడవు కలిగి ఉన్నాయి. వీటిలో 9 మీటర్ల పొడవు ఉన్న బస్సులకు కిలోమీటర్‌కు 62.17 రూపాయల చొప్పున సదరు కాంట్రాక్టర్‌కు ఆర్టీసీ చెల్లిస్తుంది. ఇక 12 మీటర్ల పొడవు ఉన్న బస్సుకు కిలోమీటర్‌కు 72.55 రూపాయల చొప్పున ఆర్టీసీ చెల్లిస్తుంది. కొత్త బస్సులు రానున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బంది నియామకం పైనా ఏపీఎస్ఆర్టీసీ దృష్టి సారించింది. డిపోల్లో అవసరమైన వారి నియామకం ఏ ప్రాతిపదికన చేయాలనే విషయమై త్వరలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, దశలవారీగా కేంద్రం నుంచి మరిన్ని వాహనాలు రానుండటంతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని డిపోలనూ సిద్ధం చేయాలని ఆర్టీసీ భావిస్తోంది. ఇకపై సంస్థలో డీజిల్, సీఎన్‌జీ వాహనాల కొనుగోలు నిలిపివేసి, అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలనే ప్రవేశపెట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు దశలవారీగా అన్ని బస్సులనూ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురావాలని నిర్ణయించిందని ఏపీఎస్ఆర్టీసీ.

## ఏలూరులో జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి

- **జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన టీడీపీ ఎస్సీ విభాగం నాయకులు**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, కులరహిత సమాజం కోసం ఎనలేని కృషిచేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా ఎస్సీ విభాగం నాయకులు, కార్యాలయం సిబ్బంది బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన పాలన దక్షతతో దేశానికి ఎనలేని సేవలు అందించిన బాబూ జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ తీసుకున్న నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయని, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, ఆహారశాఖ మంత్రిగా ఆహార సమస్యల పరిష్కారం కోసం హరిత విప్లవానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎస్సీ సంఘాల నాయకులు మెండం సంతోష్, ఎన్ఏడి పాల్, కె.ప్రేమ్, ఎన్. కార్తీక్, పి.రమణ. తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్ రాం జయంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా కొత్తపేటలోని జగజ్జీవన్ రాం విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, విల్లా మారుతీ, రాజకుమార్ వాడయర్, ధరణాల రామకృష్ణ,బీర ఇస్సాక్, దేవపాటి వెంకటేశ్వరరావు, నల్ల రమణ, పల్లికొండ సుధీర్, ముద్రగడ సుబ్బారావు, బండి రాజు, కముజు శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దళితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ : వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): దళితోద్ధార నేత డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు ఆధ్వర్యంలో మండపేట మాదిగపేటలో నిర్వహించిన దివంగత భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరిచేందుకు జగజ్జీవన్ రామ్ విశేష కృషి చేశారన్నారు. ఆయన సేవలు దళితుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అంతకు ముందు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. జగజ్జీవన్ రామ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దూలి జయరాజు మాదిగ, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టీడీపీ నాయకులు చాపల వీరబాబు, పెందుర్తి ప్రదీప్, వల్లూరి ఇందిరా దొరకయ్య, సాల్మన్, గోసాల ప్రసాద్, రాజు, ముమ్మిడివరపు నారాయణ, మోరంపూడి సూరిబాబు తదితర్లు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన : జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. శనివారం ఇర్రిపాక గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఆర్అండ్‌బీ రోడ్డు వద్ద ఉన్న ఎస్సీ కాలనీ నుంచి శివాలయం వరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ఇతర పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు మాజీ చైర్మన్ నవీన్ ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన జ్యోతుల నెహ్రూ అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధులతో కంబాల సూర్యనారాయణ నిర్మించుకున్న మినీ గోకులంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్షణ్మోహన్ లబ్ధిదారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న శివకేసవుల దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దేవాలయ విశిష్టతను జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం తహసిల్దార్ జేవిఆర్ రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఈఈ జీ. మల్లికార్జున, డీఈ ఉమాశంకర్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి జగజ్జీవన్ రామ్ సేవలు అమోఘం : దాసరి శ్యామ్ చంద్రశేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ ఈదేశానికి ఎనలేని సేవలు అందించారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్ర శేషు అన్నారు. బాబు జగజ్జివన్ రామ్ జయంతి సందర్భంగా శ్రీనివాసపురంలో ఎస్సీసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న దాసరిశేషు ముందుగా స్థానిక నేతలతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శేషు మాట్లాడుతూ... రక్షణ శాఖ మంత్రిగా ఆయన పనిచేసి భారతదేశానికి చారిత్రక విజయం అందించారని, వ్యవసాయ శాఖ మంత్రిగా చేస్తూ రైతుల కోసం కార్మికుల కోసం అనేక చట్టాలు చేసారని సుధీర్ఘ పార్లమెంటేరియన్‌గా ఆయన దేశానికి చేసిన సేవలు ఆమోఘమని కొనియాడారు.

## రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులను నిలదీయండి-మంత్రి రామానాయుడు

పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో గత వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులు జెండా జండా పట్టుకుని వస్తే నిలదీయాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ 1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు.ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. పూల వర్షం కురిపించి బాణాసంచా కాల్చారు. మంత్రి రామానాయుడు భూమిపూజ జరిపి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడు అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదన్నారు. లాకులు, షట్టర్స్, డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారు. చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నారనీ మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకున్నారన్నారు.




## భారతజాతి గర్వించే నేత బాబు జగజ్జీవన్ రామ్ : మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): నియోజకవర్గం కాజులూరు మండలం గొల్లపాలెంలోని అరుంధతి పేటలో భారతదేశపు మొట్టమొదటి ఉపప్రధాని బాబుజగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ మహనీయుని స్మరించుకోవడం అదృష్టమని అన్నారు. నేటి తరానికి ఆయన సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ గారికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

## జగ్జీవన్‌రాం దేశానికి ఎనలేని సేవలు చేశారు : ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (చైతన్యరథం): మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వారి 117వ జయంతిని పురస్కరించుకుని స్థానిక 14వ డివిజన్‌లోని శారదా నగర్ వాటర్ ట్యాంకుల వద్ద రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ వారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.



## మహనీయుల జీవిత త్యాగాలు, ఆశయాలు ప్రతి విద్యార్థికి తెలిసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

●ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి




గుంటూరు (చైతన్యరథం): ప్రతి విద్యా సంస్థలో భారతదేశం కోసం తమ జీవితాలను త్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాథలు, వారి ఆశయాలు ప్రతి విద్యార్థికి తెలిసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. శనివారం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఎస్సీ సెల్ నేతలు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ భారత దేశంలో జాతిపిత మహాత్మా గాంధీ తర్వాత బాపుజీ అనే బిరుదు దక్కిన ఏకైక వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. బడుగు బలహీనవర్గాల గొంతుక బాబు జగజ్జీవన్ రామ్ నిలిచారని, స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటీషర్లకు దీటుగా జవాబు ఇచ్చి ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడు అని, అదేవిధంగా రాజకీయాల్లో భారత దేశ తొలి ఉప ప్రధాని సేవలందించి చెరగని ముద్ర వేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఇటువంటి మహనీయుల జీవితాలను మనం భావితరాలకు కూడా తెలియజేసేలా కృషి చేయాలని, విద్యార్థి దశ నుండే పాఠశాలలో ఉపాధ్యాయులు మహనీయుల జీవిత చరిత్రలను వారు చేసిన త్యాగాలను, కృషిని విద్యార్థులకు వివరించడంతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తే, విద్యార్థులలో కూడా సమాజంలో బాధ్యత గల పౌరులుగా తయారు అయ్యి,దేశానికి సేవలు అందించటం కోసం ముందుకి వస్తారని, దీని కోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శనపు యాకోబు,దాసరి జ్యోతి,రమణ, లామ్ వర్ధన్‌రావు, నవమి, దగ్గు కిరణ్, గడిదపాటి కోటేశ్వరరావు, సుధీర్, మార్క్, సాల్మన్ రాజు, చెవల మన్నయ్య, కొమ్మినేని కోటేశ్వరరావు, ముత్తినేని రాజేష్, పఠాన్ అస్మా,ఇమ్రాన్, బుదే, రఫీ, శివజ్యోతి, నంది సరస్వతి, ఉప్పుదల సాంబ, అబ్దుల్ రహీం, చంద్రగిరి బాబు, అప్పారావు యాదవ్, మానం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల హృదయాల్లో జగజ్జీవన్ రామ్ స్థానం సుస్థిరం : మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): సమసమాజ స్థాపన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన అతికొద్ది మంది మహనీయుల్లో బాబూ జగజ్జీవన్ రామ్ ఒకరని, బడుగు, బలహీన వర్గాల హృదయాల్లో ఆయన స్థానం సుస్థిరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల్ని కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. వేడకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్‌లు పేదల ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం తమ జీవితాలనే త్యాగం చేశారని పుల్లారావు కొనియాడారు. ఆ మహనీయుల జీవితాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని, దేశహితం కోసం పాటుపడాలన్నారు. భారత ఉపప్రధానిగా జగజ్జీవన్ రామ్ దేశానికి ఎనలేని సేవలు అందించారని పుల్లారావు చెప్పారు. హరిత విప్లవం, భారత వ్యవసాయరంగ ఆధునికీకరణలో జగజ్జీవన్ రామ్ పాత్ర ఎంతో ఉందన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ ఆశయసాధనే స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. దళితులు సంక్షేమం సాధికారతే ధ్యేయంగా చంద్రబాబు అమలుచేసిన, చేస్తున్న పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవని పుల్లారావు చెప్పారు. ఎన్టీఆర్ విదేశీ విద్య పథకంద్వారా ఎందరో దళిత యువత విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేలా చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబేనని పుల్లారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గలలోని వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి ప్రాణం, బలం కార్యకర్తలే

●ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ప్రమాద బీమా నుండి రూ.5 లక్షలు మంజూరు

●అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి ప్రాణం, బలం కార్యకర్తలేనని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు. బాపులపాడు మండలం, ఏ.సీతారామపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త జంపన వెంకటేశ్వరరావు ఇటీవల బాపులపాడు గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందగా ఆయనకు తెలుగుదేశంపార్టీ ప్రమాద బీమా నుండి రూ. 5లక్షలు మంజూరు చేయడం జరిగింది. జంపన వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు బీమా చెక్‌ను శనివారంర ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ సభ్యత్వం కలిగి ఉన్న జంపన వెంకటేశ్వరరావు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుందని స్థానిక నాయకులు గ్రహించి తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మరణానంతరం కూడా కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసాను కల్పించడం పట్ల జంపన వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ను కల్పించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పట్టా సురేష్, ఏ.సీతారాంపురం గ్రామ టీడీపీ అధ్యక్షులు నక్కా ప్రసాద్, బాపులపాడు టౌన్ టీడీపీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వ వేణుగోపాల్, గండేపూడి నితీష్, కొండపల్లి వెంకటేశ్వరరావు, ఆర్నెపల్లి సూరిబాబు, లింగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

●రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర శాఖ అధికారులతో చర్చించి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌తో రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని10వ డివిజన్‌లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను వారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. 10వ డివిజన్ మారుతీ కో ఆపరేటివ్ కాలనీ రెండో రోడ్డులో రూ. 45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన అక్కినేని పూర్ణచంద్రరావు నగర పాలక సంస్థ ఉద్యానవనాన్ని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి ప్రారంభించారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన జువ్వి రాముకు రూ. 15వేలు విలువ చేసే తోపుడు బండిని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి రాముకు జీవనోపాధి నిమిత్తం ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఈ కాలనీవాసులు అందరి కోరిక మేరకు ఎమెల్యే గద్దె రామమోహన్, కార్పొరేటర్ అపర్ణ కలిసి నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి పార్కు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించారని అన్నారు. పార్కు లోపల ఉన్న కమ్యూనిటీ హాలును కూడా పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం చేయించడానికి చాలా మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, వారి ఆశలకు అనుగుణంగానే ఈ హాలును నిర్మాణం చేయించి యోగా, జిమ్‌తో పాటుగా ఇతర అవసరాలను ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని అన్నారు.

**ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ...** ఈ కాలనీ ఏర్పడినప్పుడే ఈ స్థలాన్ని పార్కు నిర్మాణం చేయాలని నిర్ణయించారన్నారు. గత 25 సంవత్సరాలుగా ఈ స్థలం ఆశ్రమం వారి ఆధీనంలో ఉందని, స్థానిక కార్పొరేటర్ నగర పాలక సంస్థ అధికారులతో మాట్లాడి నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో చర్చించి ఆశ్రమాన్ని ఖాళీ చేయించి పార్కు, జిమ్ ఏర్పాటు చేశామని వివరించారు. పార్కు లోపల ఉన్న కమ్యూనిటీ హాలును పునర్నిర్మాణం చేసి స్థానికంగా ఉంటున్న వారు ఫంక్షన్లు నిర్వహించుకునేలా అనుమతులు ఇవ్వాలని స్థానిక పెద్దలు అడుగుతున్నారని అన్నారు. అధికారులతో మాట్లాడి స్థానికులందరికి ఉపయోగపడేలా ఈ హాలు తీర్చిదిద్దుతామని చెప్పారు.

**కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ...** డివిజన్‌లోని ఈ పార్కును సుమారు రూ. 45 లక్షల వ్యయంతో అభివృద్ధి చేశామన్నారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరైనా పనులు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకంగా చొరవ చూపి ఈ పార్కులో పనులను పూర్తి చేశామన్నారు. ఈ డివిజన్‌లో కార్పోరేషన్‌కు చెందిన చాలా పార్కులు నిరుపయోగంగా పడి ఉన్నాయని వాటన్నింటిని శుభ్రం చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని అన్నారు.

## డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా... 11 లక్షలు కాజేసిన యానిమేటర్



కాకుమాను (చైతన్యరథం): డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకుకు జమ చేసేందుకు ఇచ్చిన నగదును-యానిమేటర్ సొంతానికి వాడేసుకున్న ఘటన ఇది. బాధిత మహిళలు తెలిపిన వివరాల మేరకు.. గరికపాడులో 30 నెలల క్రితం ఒక డ్వాక్రా సంఘం సభ్యులు రూ. 10 లక్షలు రుణం తీసుకున్నారు. మహిళలు వయస్సు రీత్యా పెద్దవాళ్లు కావడంతో బ్యాంకుకు వెళ్లలేక రుణం నిమిత్తం ప్రతి నెలా బ్యాంకులో జమ చేయమని యానిమేటర్ శ్యామలకు ఇస్తున్నారు. అలా రూ. 8 లక్షల వరకు ఇచ్చారు. అనుమానం వచ్చిన మహిళలు బ్యాంకుకు వెళ్లి ఆరా తీయగా నగదు జమ కాలేదని తెలిసింది. నగదు జమ చేయనప్పుడు ఎందుకు సమాచారం ఇవ్వలేదని బ్యాంకు సిబ్బందిని వారు ప్రశ్నించారు. వడ్డీతో సొమ్ము చెల్లించాలని బ్యాంకు అధికారులు చెబుతున్నారని బాధిత మహిళలు ఆవేదన చెందారు. మరో గ్రూపు మహిళలకు సంబంధించి స్త్రీ నిధి నగదు రూ. 3 లక్షలు ఇదే తరహాలో శ్యామల మాయం చేశారు. వారు కూడా వెలుగు కార్యాలయానికి, పోలీస్ స్టేషన్కు వచ్చారు. ఏపీఎం సుజాతను వివరణ కోరగా డ్వాక్రా మహిళల నగదు తీసుకున్నట్లు యానిమేటర్ అంగీకరించారన్నారు. తిరిగి చెల్లించేందుకు సమయం కోరారన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కోవూరు

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ, ఆమె చొరవతోనే షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యకు పరిష్కారం

కోవూరు, (చైతన్యరథం): దాదాపు 13 ఏళ్లుగా తాము చేస్తున్న పోరాటం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృషితో ఫలించిందని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని ఆమె నివాసంలో షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నాయకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డినికి పుష్పగుచ్ఛం యిచ్చి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మీడియాతో మాట్లాడుతూ కార్మికులకు చెల్లించాల్సిన 28 కోట్ల బకాయిలను చెల్లించేలా ప్రభుత్వాన్ని ప్రభావితం చేయడంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కీలక పాత్ర పోషించారన్నారు. తమ పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కార్మికుల కుటుంబాల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 13 ఏళ్లుగా దుర్భరమైన తమ జీవితాల్లో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే



ప్రశాంతి వెలుగులు నింపారన్నారు. తమ గొంతుకై నిలిచి 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిల చెల్లింపునకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి కార్మిక కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. ఇప్పటి దాకా తాము మాటలు చెప్పి మభ్య పెట్టే నాయకులను చూశామని చెప్పిన మాటకు కట్టుబడ్డ నాయకురాలిని తొలిసారిగా చూస్తున్నామన్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో బుచ్చిరెడ్డిపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.. ఇదే విషయంపై తమ వైఖరిని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కార్మికుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ సాకారం అవుతుండటంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రియల్టర్లకు కట్టబెట్టాలని చూసిన షుగర్ ఫ్యాక్టరీకి చెందిన 124 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి అప్పగించి ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తామన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఆమోద్యయోగ్యమైన పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘ నేతలు నారాయణ, ఎంవీ రమణ, శివ, మస్తాన్ పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు తిరువూరు అశోక్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏ గూట్లో దాక్కున్నావో కాకాణీ!

## నీతికి నిలబడాలని టీడీపీ నేతల సవాల్

నెల్లూరు, (చైతన్యరథం): అక్రమ మైనింగ్ తో వందల కోట్లు దోచేసిన మాజీమంత్రి కాకాణి ఫలితం అనుభవించక తప్పదని టీడీపీ నేతలు పేర్కొన్నారు. కాకాణి సృష్టించిన బ్లాస్టింగుల కారణంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన వరదాపురం గిరిజనుల గోష్ట ఆయనకు తగలక తప్పదన్నారు. నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, సర్వేపల్లి ఏఎంసీ చైర్మన్, గాలి రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాకాణి గోవర్ధన్ రెడ్డి చెలరేగిపోయారని, సర్వేపల్లి నియోజకవర్గంలో పంచభూతాలను దోచేశారని అన్నారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్ లో జరిగిన అక్రమ మైనింగ్ ను అప్పటి ప్రతిపక్ష నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియా సాక్షిగా ప్రజల ముందుపెట్టారన్నారు. మైనింగ్‌లో భాగంగా భారీ ఎత్తున పేలుడు పదార్థాలతో చేసిన బ్లాస్టింగ్ లతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నామని గిరిజనులు వేడుకున్నా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కాకాణి ఆధ్వర్యంలో జరిగిన వేలాది టన్నుల క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ పై అధికారులు చేసిన ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారన్నారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కాకాణి హయాంలో అనేక నేరాలు ఘోరాలు జరిగాయన్నారు. అధికార అహంకారంతో చెలరేగిపోయాడన్నారు. నిజాయితీ ఉంటే విచారణకు నిలబడి నిరూపించుకోవాలని సవాలు విసిరారు. సమావేశంలో కనుపూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వర్దినేని మస్తాన్ నాయుడు, సీనియర్ నాయకుడు పొన్నూరు రామకృష్ణయ్య పాల్గొన్నారు.




# బుచ్చి పట్టణాభివృద్ధి నా బాధ్యత

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం, (చైతన్యరథం): బుచ్చి పట్టణాన్ని పెరిగిన జనాభా అవసరాలను దృష్టిలో వుంచుకొని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడం తన బాధ్యతగా స్వీకరిస్తున్నానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైన్ల సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా వున్న కౌన్సిలర్లు పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమిషనర్ డి



బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు షేక్ రహమత్ బాష, తాళ్ల వైష్ణవి, అందే ప్రత్యూష, కత్తి నాగరాజు శ్రీదేవిలతో పాటు టీడీపీ నాయకులు ఎంవి శేషయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీది దూరదృష్టి... వైసీపీది దొంగబుద్ధి

## శ్రీవారి నిధులనే దోచుకున్న పాపాత్ములు

## విచారణతో బండారం బయట పడాల్సిందే

## విరుచుకుపడ్డ గొల్ల నరసింహ

తిరుపతి, (చైతన్యరథం): గత వైసీపీ హయాంలో టీడీఆర్ బాండ్ల జారీలో జరిగిన తీరుపై ప్రజల దృష్టిని మరచాలని చూడటం అత్యంత బాధాకరమని రాష్ట్ర యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని, ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి నగరాన్ని ఎంతో దూర దృష్టితో ఆలోచించి అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు. గత వైసీపీ హయాంలో ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా నరకాన్ని చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడి శ్రీవారి నిధులను దోచుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తిరుపతికి పచ్చదనాన్ని అందిస్తున్న చెట్లను డబుల్ డెక్కర్ బస్సులు తీసుకువచ్చి నాశనం చేశారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నాణ్యత పై విచారణ జరుగుతుందన్నారు. 320 కోట్ల తుడా నిధులు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామన్నారు. అబద్ధాలు చెప్పి నాటకాలు చేస్తున్నవారికి ఇప్పటికే ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ శ్రీవారి దర్శనాలపై భూమన కరుణాకర్ రెడ్డి చర్చకు రావాలన్నారు. కొంతమంది కార్పొరేటర్లు వందల కోట్లకు ఎలా పడగలెత్తారో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, కట్టా జయరాం యాదవ్, హేమంత్ యాదవ్, సుబ్బు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయసాధకుడు జగ్జీవన్‌రామ్

## వాడవాడలా బాబూ 118వ జయంతి వేడుకలు

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లాలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, భారతదేశంలో అంటరానితనంపై పోరాడి అందరికీ సమానత్వం తెచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని స్వాతంత్రం కోసం పోరాడి క్విట్ ఇండియా మూమెంట్ సమయంలో జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. 40 ఏళ్లు సుదీర్ఘంగా ఎంపీగా పనిచేశారని అనేక శాఖలకు కేంద్ర మంత్రిగా వ్యవహరించారని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఇండో పాక్ యుద్ధాన్ని గెలిచామని దళితుల కోసం అణగారిన వర్గాల కోసం ప్రత్యేక పార్టీని స్థాపించారని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చంద్రబాబు హయాంలో ఆయన జన్మదినాన్ని సెలవుదినంగా ప్రకటించి అమరావతిలో 10 ఎకరాల స్థలంలో ఆయన స్మృతి వనాన్ని నిర్మించదలిచారని అన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి పోరాడిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన రోజుకు 500 మందికి భోజనం పెట్టేవారని విన్నానని అన్నారు. ఆనాటి రాజకీయాల వలన ఒక దళితుడు ప్రధాని అయ్యే అవకాశం కోల్పోయారని, ఆయన ఎన్నికల కోసం వాల్ పోస్టర్లు అతికించి తిరిగిన రోజులు ఇంకా గుర్తున్నాయని అన్నారు. ఆయన కుమార్తె మీరా కుమార్ లోక్‌సభ తొలి స్పీకర్‌గా అద్భుతంగా పనిచేశారని, అటువంటి గొప్ప కుటుంబాన్ని స్మరించుకోవడం మన అదృష్టం అని అన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వంలో అనేక కీలక మంత్రిత్వ శాఖలు చేపట్టారు. చేపట్టిన ప్రతి మంత్రిత్వ శాఖ లోని ఆయన తన ప్రత్యేకతను చాటుకొన్నారు. రక్షణ శాఖ మంత్రిగా పాకిస్థాన్ తో జరిగిన యుద్ధంలో మన దేశం గెలవడంలో కీలక పాత్ర పోషించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన కాలంలో హరిత విప్లవం వ్యవసాయ ఆధునీకరణ కోసం కృషి చేశారు. కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన చేసిన చట్టాలు నేటికీ అమలు అవుతున్నాయి.రైల్వే మంత్రిగా పనిచేసిన కాలంలో ఆయన తీసుకొచ్చిన చట్టాలు ఈరోజుకి అమలు అవుతున్నాయి. ఆయన చేసిన కృషిని గుర్తించి , స్వర్గీయ నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ వారికి సముచితమైన గౌరవం ఇచ్చింది. మొట్టమొదటి ఆయన కాంస్య విగ్రహాన్ని రామారావు హైదరబాద్‌లో ఏర్పాటు చేసి వారిని గౌరవించారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు జగ్జీవన్ రామ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించారు. భారత దేశంలో మరే రాష్ట్రంలోని ఆయన జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించలేదు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి, ఇంటూరి విజయ్ కుమార్,గోరిపాటి నరసింహ, కుక్కంటి గోపాల్, గుంజి శ్రీహరి, సప్పరం వెంకటేశ్వర్లు, అజిగంటి రమణయ్య, కాకి భగవాన్, చిట్టమూరి అశోక్, పూల రాంబాబు,సోనగిరి బాబు,గేమిడి శివకృష్ణ,చలంచర్ల నారాయణ,బొడ్డు శ్రీనివాసులు, సలపాక్షి వినయ్, గిద్దలూరు సేనత్ కుమార్,తమీదల ప్రతాప్,ఉప్పర్తి వేమయ్య, దువ్వూరు రంగారెడ్డి, తిరువాయిపాటీ వేణు, చల్లా సూర్య,ఇంటూరీ కిరణ్, చల్లా మురళీ, ముదివర్తి చెందు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నూడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దోర్నాల హరిబాబుకు సత్కారం

ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది నాడు కళారత్న (హంస )అవార్డు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న సినీ బుల్లితేర నటులు దోర్నాల హరి బాబుకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.



# జగన్ చీటీ చిరిగిపోయింది

## అందుకే శవరాజకీయాలు : మంత్రి సవిత

పెనుకొండ, రాష్ట్రంలో జగన్ పని అయిపోయిందని పార్టీ ఉనికి కోసమే శవ రాజకీయాలు చేస్తున్నారని మాజీ సీఎం పులివెందుల ఎమ్మెల్యే జగన్ పై మంత్రి సవిత విరుచుకుపడ్డారు. సోమందేపల్లి మండల కేంద్రంలోని చెరువు సమీపంలో తెగిపోయిన హంద్రీ-నీవా కాలువ మరమ్మతు పనులు పూర్తి అయిన సందర్భంగా శనివారం కాలువను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా,వారి పంటలకు నీరు అందించాలని నీటి పారుదల శాఖా అధికారులకు ఆదేశాలిచ్చారు, అనంతరం మీడియాతో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలోవైసీపీ హయంలోనే ఫ్యాక్షన్ రాజ్యమేలిందని, తన అక్కను ఇబ్బంది పెడుతుంటే అడ్డుకున్న ఓ చిన్నారిని పెట్రోల్ పోసి చంపిన ఘనత వారిదేనన్నారు. డాక్టర్ సుధాకర్ని పిచ్చోడిని చేసింది, కారు డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసింది, మహిళలపై మాన భంగాలు, హత్యలు చేసింది వైసీపీ ఘాతకులదేనని, వైసీపీపై నిప్పులు చెరిగారు. జగన్ అనంతకు పరామర్శ పేరుతో రావడం ఓ నాటకమన్నారు. జగన్కు చిత్తశుద్ధి ఉంటే ముందు తన తల్లిని, చెల్లి షర్మిలను పరామర్శించాలన్నారు. వైసీపీ హయాంలో హత్యలకు గురయిన వారి కుటుంబాలను పరామర్శించాలన్నారు. తమ మాన ప్రాణాలు కోల్పోయిన మహిళల కుటుంబాలను ఓదార్చాలన్నారు. తన సొంతం బాబాయి హత్యకు కారణమైన వారు ఎవరో తెలుసుకోవాలన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రామరాజ్యం తిరిగొచ్చిందన్నారు. జగనాసురుడి కథ ముగిసిందన్నారు, జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా, ఎన్ని నాటకాలు ఆడినా వైసీపీ పని ఐపోయిందన్నారు. ప్రజలు జగన్ చీటిని చింపేశారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి

### ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

రాయచోటి, (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....బాబు జగ్జీవన్ రామ్ సామాన్య కుటుంబంలో జన్మించి, స్వాతంత్ర్య సాధనలో విశేష కృషి చేశారన్నారు. భారత దేశ ఉపప్రధానిగా, భారత ప్రభుత్వంలో కార్మిక శాఖామంత్రి గా,వ్యవసాయ శాఖ మంత్రిగా, పార్లమెంటులో సుదీర్ఘంగా పనిచేసిన పార్లమెంట్ సభ్యునిగా చరిత్రలో నిలిచిన మహనీయుడన్నారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులను అలంకరించి బడుగు,బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేసిన మహనేత బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీన వర్గాల కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అన్ని రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

# కార్యకర్తలకు అండగా టీడీపీ

### మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు

### మృతుడి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేత

ఆదోని, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు వెల్లడించారు. ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన మాల వీరేష్ అనే టీడీపీ కార్యకర్త గత ఫిబ్రవరి నెలలో బైక్ ఆక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది కావున తనకు పార్టీ సభ్యత్వం ఉన్నందున తన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ 5 లక్షల రూపాయలు ప్రమాద బీమాను వారి నామినీ ఖాతాలో జమ చేశారు. వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడును కలిసి పార్టీ సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా పొందినందుకు పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు. మీనాక్షి నాయుడు మాట్లాడుతూ పార్టీ ఎల్లవేళలా పార్టీ కార్యకర్తల కోసం వారి సంక్షేమం కోసం యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ముందుచూపుతో నారా లోకేష్ ఆలోచనతో పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల ప్రమాద బీమా చెల్లించేందుకు కృషిచేసిన నారా లోకేష్కు పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామస్వామి, అప్పుర్ బాష, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,మధిర వీరేష్, సుధాకర్ పాల్గొన్నారు.



## అలుపెరగని ప్రజా సేవకుడు బాబూ జగ్జీవన్ రామ్

### అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, (చైతన్యరథం): దేశ రాజకీయాల్లో అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో కోనంకి గంగారామ్, తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, కార్పొరేటర్ బాలాంజనేయులు, పోతుల లక్ష్మీనరసింహులు, పివిఎల్ఎన్‌మూర్తి, కూచి హరి, సాకే లక్ష్మీ నరసింహ, సుధాకర్ యాదవ్, స్వామిదాస్, కుంచెపు వెంకటేష్, ఫిరోజ్ అహ్మద్, వెంకటప్ప, కృష్ణకుమార్, సాకే వెంకటేష్, గోపాల్ గౌడ్, తాతి మధు, సిమెంట్ పోలన్న, నెట్టెం బాలకృష్ణ, హేమంత్, ఈడిగ నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, హరిక్రిష్ణ, పవన్ కుమార్, గురు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్ర భక్తులకు ఎమ్మెల్యే ఆతిథ్యం

### రామేశ్వరం నుంచి కాశీకి తమిళనాడు, కేరళ యాత్రికులు

### 10రోజుల పాటు అన్నదానం, వసతి ఏర్పాటు

రామేశ్వరం నుంచి కాశీకి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆతిథ్యం అందించారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 50మంది భక్తులు రామేశ్వరం నుంచి కాశీకి కాలినడకన బయలుదేరారు. ఈ యాత్ర జిల్లాలోకి ప్రవేశించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లాలో 10రోజులు భక్తులకు అన్నదానం, వసతి కల్పిస్తున్నారు. టిడిపి నాయకులు సింగమనేని రామాంజనేయులు, బోయపాటి రామచంద్రలు ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇంకా వారికి ఏ అవసరం ఉన్నా అందించేందుకు ముందుంటానని చెప్పారు. ఈ సుదీర్ఘ ఆధ్యాత్మిక పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.



### జగజీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా

# బింగినపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

### ముఖ్యఅతిథిగా హైకోర్టు న్యాయమూర్తి మన్మథరావు, ఏపీడీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని తదితరులు

కొండెపి, (చైతన్యరథం): బింగినిపల్లి గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బింగినపల్లి అభ్యుదయ కమిటీ ఆధ్వర్యంలో, ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ , విజయవాడ అనిలా హాస్పిటల్స్ సహకారంతో జరిగింది. ముందుగా అతిథులు బాబు జగ్జీవన్ రామ్, బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వైద్య శిబిరంలో ఆంకాలజీ (క్యాన్సర్ వైద్య సేవలు), స్త్రీ వ్యాధులు, జనరల్ మెడిసిన్, హృద్రోగం, ఎముకల వైద్య విభాగాలలో ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ కె. మన్మధ రావు ( ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి) హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక మంచి సందర్భాన్ని పురస్కరించుకొని తన స్వగ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు. వైద్యుడు ప్రత్యక్ష దైవమని, అలాంటి వైద్యులను గ్రామంలోకి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలు అందించిన నూకసాని బాలాజీ, అభ్యుదయ కమిటీ సభ్యులను అభినందించారు. కలెక్టర్ తమీం అన్సారియా మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉండేలా తమ వద్దకే నిపుణులైన వైద్యులను తీసుకొని వచ్చి మంచి కార్యక్రమం చేపట్టటం హర్షణీయమన్నారు. ఊరిలో ఉన్న ఇతర సమస్యలను బాలాజీ తమ దృష్టికి తెచ్చారని, వాటిని కూడా తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తను పుట్టి పెరిగిన ఊరి రుణం కొంతైనా తీర్చుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మరో అతిథి డాక్టర్ నూకసాని సుబ్బారావు, (ఆంకాలజీ నిపుణుడు, ఎన్ఆర్ఐ అనిలా హాస్పిటల్స్, విజయవాడ) కూడా ఈ కార్యక్రమానికి హాజరై వైద్య బృందానికి తగు సూచనలు సలహాలు అందించారు.గ్రామ ప్రజలు మరియు పరిసర గ్రామాలవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీక్షలు చేయించుకొని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులు రోగులకు వైద్య సిబ్బందికి ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య ప్రదర్శించిన "మోహిని భస్మాసుర" కూచిపూడి నృత్యరూపకం అందరినీ ఆకట్టుకుంది.





# తమిళ జాలర్లను విడుదల చేయండి



- శ్రీలంక అధ్యక్షుడిని కోరిన ప్రధాని మోదీ
- ప్రధానికి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'శ్రీలంక మిత్ర విభూషణ' ప్రదానం
- రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం

కొలంబో: శ్రీలంక వద్ద బందీలుగా ఉన్న తమిళ జాలర్లను విడుదల చేయాలని ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేను ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. శ్రీలంక పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ తమిళ జాలర్ల సమస్యను దేవనెత్తారు. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే వద్ద మోదీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. తమిళ జాలర్లను వెంటనే విడుదల చేయాలని, వారి పడవలను వీడిచిపెట్టాలని కోరారు. రెండు దేశాల మధ్య ఏన్నో ఏళ్ళగా ఈ అంశం నలుగుతోంది. దానికి పరిష్కారం చూపే దిశగా ప్రధాని తాజా పర్యటనలో చర్చలు జరగాయి. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంచని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం పలుమార్లు వెల్లడించింది. మోది శ్రీలంక పర్యటన నేపథ్యంలో ఇటీవల తమిళనాడు ప్రభుత్వం ఈ విషయమై అభ్యర్థనలు చేసిన సంగతి తెలిసించే. కచ్చతీవు దీవి వద్ద రాష్ట్ర జాలర్లు చేపలు పట్టేందుకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని తమిళనాడు సీఎం స్టాలిన్ కోరారు. కచ్చతీవులో చేపలు పట్టడానికి వీలుగా శ్రీలంకతో కొత్త ఒప్పందం అవసరమన్నారు. 2010 తర్వాత శ్రీలంక- భారత్ మధ్య జాలర్ల అంశంపై చర్చలు జరగలేదన్నారు. ఈ క్రమంలోనే తాజాగా ప్రధాని మోదీ దీనిపై అభ్యర్థన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం**

ప్రధాని మోదీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పురస్కారాన్ని ప్రధానం చేసింది. ప్రధాని మోదీకి 'శ్రీలంక మిత్ర విభూషణ' పురస్కారాన్ని ఆ దేశ అధ్యక్షుడు దిసనాయకే అందజేశారు. ఇరుదేశాల మధ్య చిరకాలంగా ఉన్న మైత్రి, చారిత్రక సంబంధాలకు ప్రతీకగా ఈ అవార్డును మోదీకి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, శ్రీలంక అధ్యక్షుడు దిశనాయకే సంయుక్త ప్రకటన చేశారు. విదేశీ ప్రముఖులకు ఇచ్చే ప్రతిష్ఠాత్మక 'మిత్ర విభూషణ్' పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేయడం గర్వకారణంగా భావిస్తున్నామని దిశనాయకే అన్నారు. 2008లో ఈ అవార్డును ప్రారంభించామని, మైత్రీ సంబంధాలను పాదుకొలపడంలో విశేష కృషి చేసినందుకు ఇచ్చే ఈ అవార్డుకు మోదీ అర్హులని తాము బలంగా నమ్ముతున్నామని అన్నారు. ఇందుకు మోదీ అన్ని విధాలా అర్హులని కొనియాడారు. దీనిపై మోదీ స్పందిస్తూ, ఇది తనకు మాత్రమే దక్కిన పురస్కారం కాదని, 140 కోట్ల భారతీయుల తరఫున దక్కిన గౌరవమని అన్నారు. అవార్డును ప్రదానం చేసిన శ్రీలంక ప్రభుత్వం, ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోదీ స్పందిస్తూ, శ్రీలంక మిత్ర విభూషణ్ పురస్కారం అందుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ అవార్డు భారత్-శ్రీలంక మధ్య చిరకాల మైత్రీ సంబంధాలు, చారిత్రక సంబంధాలకు ప్రతీక అని కొనియాడారు. శ్రీలంక అధ్యక్షుడికి, ఆ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మూడురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శ్రీలంకలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. థాయిలాండ్‌లో బిమ్ స్టెక్ సదస్సు ముగిసిన అనంతరం శుక్రవారం సాయంత్రం ప్రధాని మోదీ నేరుగా అక్కడకు చేరకున్నారు. కొలంబోలోని బండారునాయకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధానికి శ్రీలంక ప్రభుత్వం ఘనంగా స్వాగతం పలికింది. శనివారం ఉదయం ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద ప్రధానికి ఆ దేశ అధ్యక్షుడు సంప్రదాయ పద్ధతుల్లో ఆహ్వానం పలికారు. ఇరుదేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలకు ప్రతీకగా ఈ స్వాగతం నిలిచింది.



కీలక రక్షణ ఒప్పందం

ఇక రెండు దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. ఈ మేరకు సంతకాలు జరిగాయి. ట్రింకోమలిని ఇంధన కేంద్రంగా అభివృద్ధి చేయడం. శ్రీలంక తూర్పు ప్రాంతానికి భారత్ నిధులు అందించడం వంటి ఒప్పందాలు జరిగాయి. అలాగే ఇద్దరు నేతలు సాంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు. ద్వైపాక్షిక చర్చల అనంతరం మోదీ మాట్లాడుతూ.. అనేక క్లిష్ట సమయాల్లో శ్రీలంకకు భారత్ బాసటగా ఉందన్నారు. ఇందుకు నిదర్శనంగా 2019లో జరిగిన ఉగ్రదాడి, కోవిడ్ మహమ్మారి, ఇటీవలి ఆర్థిక సంక్షోభం..అంశాలను ప్రస్తావించారు. రెండు దేశాల భద్రతా ప్రయోజనాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయన్నారు. ఈ దిశగా జరిగిన రక్షణ సహకారం ఒప్పందాన్ని స్వాగతిస్తున్నామన్నారు. మత్యకారుల సమస్యపై మానవతా దృక్పథంతో వ్యవహరించాలని అంగీకారానికి వచ్చాం. శ్రీలంక ప్రభుత్వం తమిళ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తున్నాం. భారత ప్రయోజనాల విషయంలో శ్రీలంక అధ్యక్షుడు సానుకూలంగా స్పందిస్తున్నందుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

కాగా భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూబాగాన్ని వినియోగించుకునేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వబోమని ఆ దేశాధ్యక్షుడు దిసనాయకే స్పష్టం చేశారు. క్లిష్ట సమయాల్లో భారత్ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు.

## అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ వర్మ ప్రమాణ స్వీకారం



ప్రయాగరాజ్: నోట్ల కట్టల వివాదంలో చిక్కుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ శనివారంనాడు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేశారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రైవేటు ఛాంబర్‌లో ఆయన ప్రమాణస్వీకారం జరిగింది. సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ విచారణను ఆయనను ఎదుర్కొంటున్నందున అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి న్యాయ విధులను అప్పగించలేదు. ప్రస్తుతం అలహాబాద్ చీఫ్ జస్టిస్ తర్వాత సీనియారిటీలో జస్టిస్ వర్మ ఆరో స్థానంలో ఉన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. దీనిని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ వ్యతిరేకించనప్పటికీ కొలీజియం సిఫారసును మార్చి 28న కేంద్ర ఆమోదించింది. బార్ అసోసియేషన్ డిమాండ్‌ను పరిశీలిస్తామని సీజేఐ సంజీవ్ ఖన్నా హామీ ఇవ్వడంతో తమ ఆందోళనను అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విరమించింది.

జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ గత వారంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే దీనిని' ప్రీమెచ్యూర్' పిటిషన్‌గా సుప్రీంకోర్టు భావిస్తూ దానిని కొట్టివేసింది. త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున అది పూర్తి కాగానే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విషయంలో నిర్ణయం తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మార్చి 14న జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన నగరంలో లేరు. అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకుని మంటలు ఆర్పారు. ఆ సమయంలో స్టోర్ రూమ్‌లో పెద్దఎత్తున కాలిన నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ నోట్ల కట్టలతో తనకు సంబంధం లేదని జస్టిస్ వర్మ పేర్కొన్నారు. ఈ ఘటన పెద్దఎత్తున విమర్శలకు దారితీయడంతో నిజానిజాలు వెలికి తీసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన విచారణ కమిటీని సీజేఐ నియమించారు.

## ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలి

*- మావోయిస్టులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు*

మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపు ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ లోని దంతేవాడలో పర్యటిస్తున్న ఆయన.. శనివారం రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన బస్తర్ పణ్‌డూమ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుల్లెట్లు, బాంబులతో బస్తర్ గిరిజనుల అభివృద్ధిని మావోలు ఆపలేరన్నారు. మార్చి 2026 నాటికి నక్సల్ సమస్య అంతమవుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు. బస్తర్ బుల్లెట్ కాల్పులు, బాంబు పేలుళ్ల రోజులు ముగిశాయి. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని మావోయిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నా. మీరు కూడా మాలో భాగమే, ఏ మావోయిస్టు చనిపోయినా ఎవరిలోనూ సంతోషం లేదు. ఆయుధాలు అడ్డం పెట్టుకొని స్థానిక గిరిజనుల అభివృద్ధిని ఆపలేరని అమిత్ షా పేర్కొన్నారు. లొంగిపోయి అభివృద్ధిలో భాగమైన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందన్నారు. గతేడాది మొత్తంగా 881 మంది మావోయిస్టులు లొంగిపోగా.. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 521 మంది లొంగిపోయినట్లు చెప్పారు.

**50 ఏళ్లుగా అభివృద్ధికి దూరం..**

50 ఏళ్లుగా బస్తర్ అభివృద్ధికి దూరమైందన్న అమిత్ షా.. వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే నిశ్చయంతో ప్రధాని మోదీ ఉన్నారని చెప్పారు. అయితే, స్థానికులు వైద్య, విద్య సదుపాయాలతోపాటు ఆధార్, రేషన్ కార్డులు,



ఆరోగ్య బీమా పొందినప్పుడే ఇది సాధ్యమవుతుందన్న ఆయన.. నక్సల్స్ సమస్య తొలగిపోతేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక మావోయిస్టురహిత గ్రామాల్లో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఛత్తీస్ గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు.


**జాతీయ స్థాయిలో బస్తర్ పణ్‌డూమ్**

బస్తర్ పణ్‌డూమ్ వేడుకలను వచ్చే ఏడాది జాతీయ స్థాయిలో నిర్వహిస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఆ పండుగకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును తాను ఆహ్వానిస్తామని చెప్పారు.

## మూడోసారీ విచారణకు కునాల్ గైర్హాజర్

ముంబయి: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై వివాదాస్పద వ్యాఖ్యలతో చిక్కుల్లో పడిన స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా శనివారంనాడు ముంబై పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. ఆయనపై నమోదైన కేసుల విషయంలో విచారణ అధికారి ముందు హాజరుకావాలంటూ ముంబయి పోలీసులు గతంలో రెండు సార్లు సమన్లు జారీ చేశారు. ఆయన హాజరుకాకపోవడంతో ఏప్రిల్ 5వ తేదీలోగా హాజరుకావలంటూ మూడోసారి కూడా సమన్లు జారీ అయ్యాయి. అయితే ఈసారి కూడా ఆయన విచారణకు దూరంగా ఉన్నారు.

కునాల్ కామ్రా గత మార్చి 23న జరిగిన కామెడీ షోలో శివసేన పార్టీలో చీలికను ప్రస్తావిస్తూ ఏక్‌నాథ్ షిండేను 'ద్రోహి'గా అభివర్ణించారు. దీంతో



ఆగ్రహించిన శివసేన కార్యకర్తలు షో జరిగిన స్టూడియో, హోటల్‌పై దాడి చేశారు. కునాల్‌పై శివసేన ఎమ్మెల్యే మూర్జి పటేల్ పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారు. ఆ తర్వాత జలగావ్ మేయర్, ఒక హోటల్ యజమాని, ఒక వ్యాపారి సైతం కునాల్‌పై కేసులు నమోదు చేశారు.

కాగా, తన కామెడీ షో చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, ఎలాంటి న్యాయవిచారణకైనా ఎదుర్కొనేందుకు సిద్ధమేనని కునాల్ ప్రకటించారు. ఇదే సమయంలో తనకు 500 బెదిరింపు ఫోన్లు వచ్చాయని చెబుతూ అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆయనకు ఏప్రిల్ 7వ తేదీ వరకూ కోర్టు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. మరోవైపు, కునాల్ తన వీడియాల ద్వారా వివిధ దేశాల నుంచి డబ్బులు అందుకున్నారని, దీనిపై విచారణ జరపాలని కోరుతూ ముంబయి ఆర్థిక నేరాల విభాగానికి శివసేన గత బుధవారంనాడు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసింది.



### జెలెన్ స్కీ సొంత నగరంపై

# రష్యా క్షిపణి దాడి: 18మంది మృతి

కీవ్‌పై రష్యా మరోసారి దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సొంత నగరం క్రైవీ రిపై శుక్రవారం మాస్కో క్షిపణి ప్రయోగించిందని కీవ్ అధికారులు పేర్కొన్నారు. పిల్లల ఆటస్థలం సమీపంలో ఈ దాడులు జరగడంతో తొమ్మిది మంది చిన్నారులు సహా మొత్తం 18మంది మరణించారని.. 60 మందికి పైగా గాయపడ్డారని తెలిపారు. ఐదు అపార్ట్మెంట్ భవనాలు దెబ్బతిన్నాయన్నారు. ఎక్కడ దాడి చేస్తున్నామనే విషయం తెలిసే రష్యా ఈ దురాగతానికి పాల్పడిందని జెలెన్ స్కీ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ఇవి ప్రమాదవశాత్తూ జరిగిన దాడులు కావు. ఎక్కడ దాడులు చేస్తున్నారనే విషయం వారికి కచ్చితంగా తెలుసు. రష్యా ఉద్దేశపూర్వకంగానే క్రైవీ రిలోని ఇంధన సౌకర్యాలున్న ప్రాంతంపై క్షిపణిని ప్రయోగించింది. ఈ చర్యలతో మాస్కో అమెరికాతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్మరించింది. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు కృషి చేస్తామని రష్యన్లు చేసిన వాగ్దానాలు ఈ దాడులతో ముగిశాయి. దౌత్యం అంటే ఏమిటో వారికి ఎప్పటికీ అర్థం కాదు" అని జెలెన్ స్కీ మాస్కోపై మండిపడ్డారు. తమతో జరుగుతున్న యుద్ధాన్ని ముగించే ఉద్దేశం రష్యాకు లేదనే విషయం ప్రపంచం మొత్తానికి అర్థమవుతోందని అన్నారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా అధినేత పుతిన్‌తో ఫోన్లో జరిపిన చర్చల్లో భాగంగా వారు పలు నిర్ణయాలు తీసుకున్నారు. యుద్ధాన్ని విరమింపజేయడంలో భాగంగా ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేసేలా చూడాలని అమెరికా, రష్యా ఒప్పందం చేసుకున్నాయి. ముందుగా ఈ రెండు రంగాల వరకు దాడులు ఆపాలని ట్రంప్ సూచించారు. దీనికి పుతిన్ అంగీకరించారని, శాంతి దిశగా ఇది తొలిఅడుగు అని అమెరికా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. నల్ల సముద్రంలో దాడుల విరమణకు, ఆ తర్వాత పూర్తిగా యుద్ధం అంతానికి ఇది దారితీస్తుందని ఆశాభావం వ్యక్తంచేసింది. అయితే ఉక్రెయిన్ మాత్రం తమపై మాస్కో దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఆరోపిస్తోంది.

# ట్రంప్ టారిఫ్‌లు.. అమెరికాకు చేటే

*తాజా పరిణామాలపై మాజీ అధ్యక్షుడి ఆందోళన*



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తోన్న కొత్త టారిఫ్‌లు అమెరికాకు మేలు చేస్తాయని తాను భావించడం లేదని మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పేర్కొన్నారు. ట్రంప్ యంత్రాంగం తీరును కొంతకాలంగా నిశితంగా గమనిస్తున్నానని. ఇప్పటివరకు బహిరంగంగా ఎక్కడా మాట్లాడలేదన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ హక్కుల ఉల్లంఘనకు వైట్‌హౌస్ పాల్పడుతున్నట్లుగానే భావిస్తున్నానని, తాజా పరిణామాలు ఎంతో ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. 'ఇటీవల బహిరంగంగా మాట్లాడటం ఇదే మొదటిసారి. కొంతకాలంగా ట్రంప్ యంత్రాంగం తీరును గమనిస్తున్నా. ఒకవేళ గతంలో అటువంటి నిర్ణయాలు తీసుకుంటే ఇప్పుడు మౌనంగా ఉన్నవారంతా అప్పుడు ఎలా ప్రవర్తించి ఉంటారో ఊహించడం కష్టం. ఇక కొత్త టారిఫ్లు అమెరికాకు మేలు చేస్తాయని నేను భావించడం లేదు" అని బరాక్ ఒబామా పేర్కొన్నారు. స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు తెలియజేసే విద్యార్థులను తొలగించాలంటూ యూనివర్సిటీలను కేంద్ర ప్రభుత్వం బెదిరించడం ఆందోళనకర అంశమన్నారు.

ఎన్నికల ముందు కమలా హారిస్‌కు మద్దతుగా ప్రచారం చేసిన ఒబామా.. ట్రంప్ రెండోసారి ఎన్నికైతే ఎదురయ్యే ముప్పు గురించి ముందే హెచ్చరించారు. ట్రంప్ తనదైన శైలిలో వ్యవహరిస్తారని ఇబ్బందులు కలిగిస్తారని చెప్పారు. ప్రస్తుత అధ్యక్షుడి నిర్ణయాలపట్ల మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కూడా తీవ్రంగా స్పందించారు. ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని, అవి స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు.

## నెంబర్ టూ.. ఏమైనట్టు!?

**అధికారిక కారక్రమాల్లో కానరాని హీడాంగ్ అరెస్ట్ చేసి ఉండొచ్చని చైనాలో కథనాలు**




చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుంచి పారిశ్రామికవేత్తల నుంచి మంత్రుల వరకు చాలామంది అదృశ్యమవుతున్నారు. కీలకమైన అధికారిక సమావేశాల్లో అకస్మాత్తుగా వారు కనిపించకపోవడం షరా మామూలైంది. ఈ క్రమంలో జిన్‌పింగ్ నెంబర్ 2 అయిన హీ వీడాంగ్ ఇటీవలకాలంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల చైనా సైన్యానికి సంబంధించి జరిగిన ఓ కార్యక్రమంలో మిలిటరీ పెద్దలంతా పాల్గొన్నారు. ర్యాంకులు వారీగా ఒకరితర్వాత ఒకరు ప్రభుత్వ మీడియా ప్రసారంలో కనిపించారు. కానీ హీ వీడాంగ్ జాడ మాత్రం లేదు. చైనా సైన్యం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీని నియంత్రించే అత్యంత శక్తివంతమైన సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు వీడాంగ్ వైస్ చైర్మన్. దానికి జిన్‌పింగ్ చైర్మన్. అధ్యక్షుడికి ఆయన అత్యంత సన్నిహితుడు. అలాంటి వ్యక్తి మార్చినుంచి జరిగిన పలు కీలక కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో ఆయన్ను అరెస్టు చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. సైనిక సమాచారాన్ని లీక్ చేశారనే ఆరోపణలపై ఆయనతోపాటు పలువురు సైనికాధికారుల్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. గతంలో చైనా విదేశాంగమంత్రి, రక్షణమంత్రిగా పనిచేసినవారు కూడా అదృశ్యమైన సంగతి తెలిసిందే.

2012లో అధికారం చేపట్టిన తర్వాత చైనా కమ్యూనిస్టు పార్టీలోని అన్ని శ్రేణుల్లో అవినీతిని సమూలంగా నిర్మూలించడానికి అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. హోదాతో సంబంధం లేకుండా లక్షలాది అధికారులు దర్యాప్తును ఎదుర్కోవాల్సి వచ్చింది. ముఖ్యంగా 2012నుంచి 2022 మధ్య దాదాపు 50 లక్షలమంది అధికారులు దర్యాప్తును ఎదుర్కోగా.. వీరిలో 47లక్షల మంది దోషులుగా తేలినట్టు అమెరికా మద్దతున్న ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ సంస్థ తెలిపింది. అదే సమయంలో జిన్‌పింగ్ కుటుంబానికి మాత్రం గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలు అందాయని కొన్ని నిఘా వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ అమెరికాకు చెందిన 'రేడియో ఫ్రీ ఏషియా' అనే మీడియా సంస్థ సంచలన కథనం వెలువరించింది. రాజకీయ సంబంధాలు ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వారు లబ్ధి పొంది ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉన్నవారితో అనుబంధం ఉండటంతో అధ్యక్షుడి బంధువుల పెట్టుబడులకు ప్రయోజనం చేకూరి ఉండొచ్చని తెలిపింది. జిన్‌పింగ్ కుటుంబం, బంధువుల చేతుల్లో మిలియన్ డాలర్ల విలువ చేసే వ్యాపార సామ్రాజ్యాలు, ఆర్థిక పెట్టుబడులు ఉన్నాయని పేర్కొంది.

# మయన్మార్‌కు 'క్వాడ్' సాయం



భూకంపం కారణంగా అతలాకుతలమైన మయన్మార్‌ను ఆదుకొనేందుకు క్వాడ్ దేశాలు ముందుకువచ్చాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాలు కలిసి 20 మిలియన్ డాలర్ల మానవతా సాయాన్ని ప్రకటించాయి. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'మార్చి 28న వచ్చిన భూకంపం కారణంగా మయన్మార్ తీవ్రంగా దెబ్బతింది. మయన్మార్, థాయిలాండ్ ప్రజలకు అండగా నిలిచేందుకు క్వాడ్ దేశాలు ముందుకువచ్చాయి. 20 మిలియన్లకు పైగా మానవతా సాయాన్ని అందించేందుకు నిర్ణయించాయి. అంతేకాక.. ప్రాణాధార సాయాన్నీ అందిస్తారు' అని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. అయితే, ఇప్పటికే ఆపరేషన్ బ్రహ్మ ద్వారా భారత్ అందిస్తున్న సాయానికి ఇది అదనమని ఆయన వెల్లడించారు. ఇక, శుక్రవారం బిమ్ స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్‌కు వెళ్లిన ప్రధాని మోదీ బర్మా సైనిక ప్రభుత్వ అధినేత జనరల్ మిన్ అంగ్ హాయింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మయన్మార్‌లోని ప్రజలను ఆదుకునేందుకు భారత్ తరపున అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో అక్కడ సాధ్యమైనంత త్వరగా, విశ్వసనీయ రీతిలో ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని లాయింగ్‌కు మోదీ సూచించారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపైనా చర్చించారు.

# ఇరాన్ కరెన్సీ కుదేలు

**డాలరుకు పది లక్షల రియాల్స్..**



ఇరాన్ కరెన్సీ మళ్లీ పతనమైంది. చరిత్రలో అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఒక అమెరికన్ డాలరుతో పోలిస్తే 10 లక్షల ఇరానియన్ రియాల్సుకు పతనమైంది. రానున్న రోజుల్లో ఇది ఏమేరకు తగ్గుతుందనే విషయంపై అనిశ్చితి నెలకొంది. దీంతో దేశంలో కరెన్సీ మారకానికి కేంద్రంగా ఉండే టెహ్రాన్‌లోని ఫెర్డౌసీ వీధిలో అనేకమంది వ్యాపారులు తమ నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. పర్షియన్ కొత్త సంవత్సరం నౌరూజ్ ఇటీవలే మొదలు కాగా.. సెలవుల నేపథ్యంలో అక్కడి కరెన్సీ మార్కెట్లు మూతపడ్డాయి. కేవలం వీధుల్లో మాత్రమే అనధికారిక ట్రేడింగ్ కొనసాగింది. దాంతో మార్కెట్స్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. సెలవుల అనంతరం శనివారం పని రోజులు ప్రారంభం కాగా.. రియాల్ విలువ ఒక్కసారిగా డాలరుకు 10,43,000 పడిపోయింది. అణ్వాస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో ఇరాన్ అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలరు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా పతనమవుతూ వస్తోన్న దీని విలువ.. ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మరింత పతనం దిశగా కొనసాగుతోంది. తాజాగా 10.43 లక్షల రియాల్సుకు పడిపోయి చరిత్రలో అత్యంత కనిష్ఠం వద్ద ట్రేడ్ అవుతోంది.

# ట్రంపును కలవనున్న నెతన్యాహు

**- పెంచిన టారిఫ్‌లపై చర్చించనున్న ఇజ్రాయెల్**



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం అమెరికా వెళ్లనున్నట్టు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన పన్నులు నేటినుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సోమవారం ట్రంప్‌తో భేటీలో భాగంగా నెతన్యాహు తమ దేశంపై విధించిన 17శాతం టారిఫ్‌పై చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా ఇరుదేశాల దౌత్యసంబంధాలు, ఇరాన్ అణుసంక్షోభం, హమాస్‌పై ఇజ్రాయెల్ యుద్ధంవంటి విషయాలపైనా చర్చించుకోనున్నట్టు అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే సుంకాల విషయంలో ట్రంప్‌తో నేరుగా చర్చించనున్న మొదటి నేతగా నెతన్యాహు నిలవనున్నారు. కాగా నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనపై అక్కడి అధికారిక కార్యాలయం ఎటువంటి ప్రకటన చేయలేదు.

గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి నెతన్యాహు వాషింగ్టన్ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి. హంగేరీ పర్యటనలో ఉన్న ఇజ్రాయెల్ ప్రధానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి వాషింగ్టన్‌కు రావాలని ఆహ్వానించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతును తెలియజేయడానికి ట్రంప్ నెతన్యాహుతో ఫోన్లో మాట్లాడారని తెలిపారు. బందీల విడుదల, సుంకాల అమలు మొదలైన విషయాలపైన వారు చర్చలు జరిపారన్నారు. టారిఫ్‌లు అమల్లోకి రాకముందే ఆయా దేశాలపై ప్రతిపాదిత సుంకాలను తగ్గించడానికి వీలయ్యే వాణిజ్య ఒప్పందాలపై మాట్లాడడానికి ట్రంప్ భారత్, ఇజ్రాయెల్, వియత్నాం మొదలైన దేశాల ప్రతినిధులకు ఫోన్‌కాల్ చేశారన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా అన్ని ప్రపంచదేశాలపై విధించిన సుంకాలు నేటినుంచి అమల్లోకి వచ్చాయి. భారత్‌పై 27శాతం, వియత్నాం- 46 శాతం, ఇజ్రాయెల్- 17 శాతం సుంకాలు విధించినట్టు ట్రంప్ ప్రకటించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని.. అయితే కనీసం 10శాతం సుంకం చెల్లించాలని ఆయన స్పష్టంచేశారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ విజయం హ్యాట్రిక్.. సీఎస్కే పరాజయం

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ ఆ జట్టు ఓటమిపాలైంది. శనివారం చెన్నై వేదికగా ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 25 పరుగుల తేడాతో సీఎస్‌కేను చిత్తు చేసింది. దాంతో 15 ఏళ్ల తర్వాత చెన్నై గడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు హ్యాట్రిక్ విజయం. బ్యాటింగ్‌లో కేఎల్ రాహుల్, బౌలింగ్‌లో విప్రజ్ నిగమ్ రాణించి ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించారు. మరోవైపు ధోనీ, విజయ్ శంకర్ జిడ్డు బ్యాటింగ్ సీఎస్‌కే పతనాన్ని శాసించింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 183 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. అభిషేక్ పోరెల్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33), ట్రిస్టన్ స్టబ్స్(11 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 22 నాటౌట్) దూకుడుగా ఆడారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్(2/25) రెండు వికెట్లు తీయగా.. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్, మతీష పతీరణ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులే చేసి ఓటమిపాలైంది. విజయ్ శంకర్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 69 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. ధోనీ(26 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఢిల్లీ బౌలర్లలో విప్రజ్ నిగమ్(2/27) రెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, ముఖేష్ కుమార్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు.

**మ్యాచ్ టర్నింగ్ పాయింట్..**

లక్ష్యచేధనలో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ముఖేష్ కుమార్ వేసిన రెండో ఓవర్‌లోనే రచిన్ రవీంద్ర(3) రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరుసటి ఓవర్‌లోనే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(5)ను మిచెల్ స్టార్క్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటికే డెవాన్ కాన్వే(13)ను విప్రజ్ నిగమ్ ఔట్ చేయడంతో పవర్ ప్లేలోనే చెన్నై సూపర్ కింగ్స్ మూడు కీలక వికెట్లు కోల్పోయింది.



ఈ పరిస్థితుల్లో విజయ్ శంకర్, శివమ్ దూబే ఆచితూచి ఆడే ప్రయత్నం చేశారు. కానీ దూబే(18)ను విప్రజ్ నిగమ్ క్యాచ్ ఔట్ చేసి సీఎస్‌కేను కోలుకోలేని దెబ్బతీసాడు. రవీంద్ర జడేజా(2)ను కుల్దీప్ యాదవ్ ఔట్ చేయడంతో సీఎస్‌కే 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. తక్కువ స్కోర్లకే టాప్-5 బ్యాటర్లు పెవిలియన్ చేరడం ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.

## ధోనీ, శంకర్ జిడ్డు బ్యాటింగ్..

ఆ తర్వాత ధోనీతో కలిసి విజయ్ శంకర్ నిదానంగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలోనే విజయ్ శంకర్ 43 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవర్లు అయిపోతున్నా.. ఈ ఇద్దరూ భారీ షాట్లు ఆడకుండా జిడ్డు బ్యాటింగ్‌తో సీఎస్‌కే అభిమానులను విసిగించారు. పిచ్ కూడా నెమ్మదిగా మారడంతో బ్యాటింగ్ చాలా కష్టమైంది. తొలి 18 బంతుల్లో ధోనీ ఒక్క బౌండరీ కూడా కొట్టలేదు. తాను ఎదుర్కొన్న 19వ బంతిని ధోనీ సిక్సర్ బాదాడు. గెలుపు కోసం కాకుండా రన్ రేట్ మెరుగుపరుచుకోవాలనే ఉద్దేశంతో ధోనీ-శంకర్ బ్యాటింగ్ చేసినట్లు అనిపించింది. చివరి ఓవర్‌లో హిట్టింగ్ చేసిన ఈ ఇద్దరూ పరుగుల వ్యత్యాసాన్ని తగ్గించారు.

## మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ ఎవరంటే..?

ఈ మ్యాచ్‌లో అత్యంత విలువైన ఆటగాడిగా కేఎల్ రాహుల్ నిలిచాడు. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై కేఎల్ రాహుల్(51 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77)అద్భుత హాఫ్ సెంచరీతో రాణించాడు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు మంచి లక్ష్యాన్ని అందించాడు. కేఎల్ రాహుల్ బ్యాటింగ్ కారణంగా ఈ పిచ్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ అదనంగా 25 పరుగులు చేసింది. ఇది ఢిల్లీ క్యాపిటల్స్ విజయాన్ని సులువు చేసింది.

**అతనే అన్‌సంగ్ హీరో..**

ఈ మ్యాచ్‌లో విప్రజ్ నిగమ్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన విప్రజ్ నిగమ్ రెండు కీలక వికెట్లు తీయడంతో పాటు 27 పరుగులే ఇచ్చాడు. పవర్ ప్లేలోనే డెవాన్ కాన్వే(13)ను ఔట్ చేసిన విప్రజ్ నిగమ్.. అనంతరం డేంజరస్ శివమ్ దూబే(18) పెవిలియన్ చేర్చాడు. ఈ రెండు వికెట్లతో చెన్నై సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించాడు.

**చెలరేగిన కేఎల్ రాహుల్**

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఖలీల్ అహ్మద్ వేసిన తొలి ఓవర్‌లోనే జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(0) డకౌటయ్యాడు. క్రీజులోకి వచ్చిన అభిషేక్ పోరెల్‌తో కలిసి మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ చెలరేగాడు. ముఖ్యంగా అభిషేక్ పోరెల్ చూడ చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలో ఢిల్లీ వికెట్ నష్టానికి 51 పరుగులు చేసింది.

అయితే నిలకడగా ఆడుతున్న ఈ జోడీని జడేజా విడదీసాడు. అభిషేక్ పోరెల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. బ్యాటింగ్‌కు వచ్చిన అక్షర్ పటేల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. అయితే అతన్ని నూర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. సమీర్ రిజ్వీతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన రాహుల్ 33 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 56 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ఖలీల్ అహ్మద్ విడదీసాడు. చివర్లో ట్రిస్టన్ స్టబ్స్ భారీ షాట్లు ఆడాడు. మతీష పతీరణ వేసిన ఆఖరి ఓవర్‌లో కేఎల్ రాహుల్, అషుతోష్ శర్మ ఔటైనా.. ఢిల్లీకి మంచి లక్ష్యమే దక్కింది.

# పంజాబ్ జోరుకు రాజస్థాన్ కళ్లెం



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ మరో విజయాన్నందుకుంది. శనివారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన రాజస్థాన్ రాయల్స్ 50 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను చిత్తు చేసింది. ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు ఇదే తొలి పరాజయం కావడం గమనార్హం.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 205 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(45 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 67) హాఫ్ సెంచరీతో రాణించగా.. రియాన్ పరాగ్(25 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43 నాటౌట్), కెప్టెన్ సంజూ శాంసన్(26 బంతుల్లో 6 ఫోర్లతో 38) కీలక ఇన్నింగ్స్ ఆడారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో లాకీ ఫెర్గూసన్(2/37) రెండు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్ తలో వికెట్ పడగొట్టారు.

అనంతరం పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులే చేసి ఓటమిపాలైంది. నెహాల్ వధేరా(41 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 62), గ్లేన్ మ్యాక్స్‌వెల్(21 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(3/25) మూడు వికెట్లు తీయగా.. సందీప్ శర్మ, మహీష్ తీక్షణ రెండేసి వికెట్లు పడగొట్టారు. కుమార్ కార్తీకేయ, వానిందు హసరంగాలకు చెరో వికెట్ దక్కింది.

**మలుపు తిప్పిన తీక్షణ, ఆర్చర్..**

భారీ లక్ష్య చేధనకు దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ నిప్పులు చెరగడంతో పియాన్ష్ ఆర్య(0), శ్రేయస్ అయ్యర్(10) తొలి ఓవర్‌లోనే పెవిలియన్ చేరారు. కార్తీకేయ, సందీప్ శర్మ ధాటికి పవర్ ప్లేలోనే పంజాబ్ 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో గ్లేన్ మ్యాక్స్‌వెల్, నెహాల్ వధేరా కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాక్సీ నిదానంగా ఆడినా.. వధేరా ఆకాశమే హద్దుగా చెలరేగాడు.

33 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అతను.. రాజస్థాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 88 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని తీక్షణ విడదీసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. గ్లేన్ మ్యాక్స్‌వెల్(30) క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్ తొలి బంతికే హసరంగా.. వధేరాను ఔట్ చేసి పంజాబ్ పతనాన్ని శాసించాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరడంతో రాజస్థాన్ రాయల్స్ విజయం లాంఛనమైంది.

**4 ఓవర్లలో 55 పరుగులు..**

డెత్ ఓవర్లలో రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ పంజాబ్ కింగ్స్ పతనాన్ని శాసించింది. చివరి 4 ఓవర్లలో రాజస్థాన్ రాయల్స్ 55 పరుగులు చేసింది. రియాన్ పరాగ్, హెట్‌మైర్, ధ్రువ్ జురెల్ ధాటిగా ఆడి జట్టుకు 205 పరుగుల భారీ స్కోర్ అందించారు. ఈ లక్ష్యానికి 20 పరుగులు తక్కువగా చేసినా ఫలితం మరోలా ఉండేది.



చైతన్య రథం
సినిమా
ఆదివారం 6 ఏప్రిల్ 2025




# ఫేవరేట్.. ఎన్టీఆర్

ప్రస్తుతం ఇండియన్ సినిమా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారీ మల్టీస్టారర్ సినిమా ఏదన్నా ఉందీ అంటే అది మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌ల కలయికలో బ్రహ్మాస్త్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం "వార్ 2" అనే చెప్పాలి. అయితే ఈ చిత్రం కోసం నార్త్‌నుంచి సౌత్‌వరకు సెన్సేషనల్ హైప్ ఉంది. అలాటి టైంలో ఎన్టీఆర్‌పై హృతిక్ చేసిన కామెంట్స్ మరింత హైప్ పెంచేశాయి. హృతిక్‌కి తన ఫేవరెట్ కో స్టార్ ఎవరూ అని ఓ పబ్లిక్ ఈవెంట్‌లో అడిగితే, వెంటనే జూనియర్ ఎన్టీఆర్ అంటూ చెప్పడం విశేషం. తాను ఇప్పుడు వరకు బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్స్‌తో కలిసి పని చేసినప్పటికీ ఎన్టీఆర్ పేరుని తాను చెప్పడం విశేషం. అంటే ఈ లెక్కన తారక్ ఏ రేంజ్‌లో హృతిక్‌ని మెస్మరైజ్ చేసి ఉంటాడో అర్థం చేసుకోవచ్చు. తారక్ టాలెంట్ కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దీనితోనే తాను వార్-2 చేస్తున్నపుడు ఎన్టీఆర్ ఒక ఫైనెస్ట్ కో స్టార్ అంటూ హృతిక్ చెప్పడం అనేది తారక్ అభిమానులకి మంచి బూస్టప్‌గా మారింది. అలాగే వార్ 2 ఆగస్ట్ 14న వస్తుంది అని కన్ఫర్మ్ చేసాడు. దీనితో ఈ కామెంట్స్ ఇపుడు వైరల్‌గా మారాయి.

# బన్నీ-అట్లీ.. అనౌన్స్‌మెంట్ ఎప్పుడు?



హీరో అల్లు అర్జున్ భారీ వరుస ప్రాజె క్టుల్లో దర్శకుడు అట్లీతో చేయనున్న క్రేజీ ప్రాజెక్ట్ ఒకటి. ఆల్రెడీ అనధికారికంగా కన్ఫర్మ్ అయిన ఈ చిత్రం ఇపుడు బన్నీ బర్త్‌డే కానుకగా అనౌన్స్ కానున్నట్టుగా తెలుస్తుంది. మరి బన్నీ అభిమానులు చాలా ఎగ్జై టెడ్‌గా ఉన్న ఈ చిత్రం ఎలా అనౌన్స్ అవుతుంది? ఏంటి అనేవి మరింత ఆసక్తి రేపుతుంటే, ఈ సినిమాపై అనౌ న్సమెంట్ సాలిడ్ వీడియో కట్‌తో రావచ్చన్న అంచనాలూ వినిపిస్తున్నాయి. అట్లీ మార్క్ స్టైలిష్ టేకింగ్‌తో యానిమేటెడ్ తరహాలో కానీ,ఓ స్పెషల్ వీడియోతో అందులో అనిరుథ్ మ్యూజిక్‌తో వచ్చే ఛాన్స్ ఉందన్న మాట వినిపిస్తోంది. మరి ఇలాంటి కలయికలో ప్రాజెక్ట్ అంటే సింపుల్‌గా అనౌన్స్ చేసేస్తారు అంటే అనుమానమే. డెఫినెట్‌గా పాన్ ఇండియాఆడియెన్స్‌లో అటెన్షన్ అందుకునే రీతిలోనే ఉండొచ్చు. చూద్దాం.. ఈ కాంబోను ఎలా అనౌన్స్ చేస్తారో.

## బ్లో అప్

ఆకాంక్ష సింగ్



# కూలీతో తప్పని 'వార్'



సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కూలీ' షూటింగ్ ముగించుకుంది.సినిమాను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తుండగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. సినిమాలో రజినీకాంత్ మరోసారి తన పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తంచేస్తుంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్ మూవీపై హైప్ క్రియేట్ చేశాయి. కాగా ఈ సినిమా నుంచి తాజాగా ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని ఆగస్టు 14న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్టు చిత్ర యూనిట్ తెలిపింది. సాలిడ్ పోస్టర్ ద్వారా విషయాన్ని మేకర్స్ వెల్లడించారు. దీంతో ఈ ఏడాది ఆగస్టులో బాక్సాఫీస్ దగ్గర బిగ్ వార్ జరగనుంది. ఆగస్టు 14న రిలీజ్ అవుతున్నట్టు ఇప్పటికే బాలీవుడ్ క్రేజీ స్పై థ్రిల్లర్ మూవీ 'వార్-2'ను అనౌన్స్ చేశారు. ఇప్పుడు అదే రోజున రజినీకాంత్ 'కూలీ' వస్తుండటంతో పాన్‌ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ దగ్గర వార్‌ఖాయమని అభిమానులు అంటున్నారు.ఇక 'వార్-2' లో హృతిక్ రోషన్,జూ.ఎన్టీఆర్ కలిసి నటిస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి. మరి బాక్సాఫీస్ వార్‌లో కూలీ గెలుస్తాడా..? లేక వార్-2 గెలుస్తుందా అనేది చూడాలి.

# అజిత్.. వేరే లెవెల్!



తమిళ హీరో అజిత్ కుమార్ నటించిన లేటెస్ట్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం ఫ్యాన్స్ ఏ రేంజ్‌లో వెయిట్ చేస్తున్నారో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పుడు అది ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చూశాం. దర్శకుడు అధిక్ రవిచంద్ర తెరకెక్కిస్తున్న మాస్ సంభవం మూవీలో అజిత్ కుమార్ వైవిధ్యమైన గెటప్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. ఇక ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు మేకర్స్. ట్రైలర్ ఆద్యంతం మాస్ వేరే లెవెల్ అనే విధంగా కట్ చేశారు. అజిత్ కుమార్ విభిన్న లుక్స్‌లో కనిపిస్తూ అభిమానులను ఇంప్రెస్ చేస్తున్నాడు. ఇక ఆయన నుంచి ఎదురుచూసే యాక్షన్ ఈ సినిమాలో నెక్స్ట్ లెవెల్‌లో ఉండబోతుందని ఈ ట్రైలర్‌లో సాంపిల్ మాత్రమే చూపెట్టారు. ఇలాంటి మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం తామె వెయిట్ చేస్తున్నామని ఈ ట్రైలర్ చూసి అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక భారీ క్యాస్టింగ్ నటిస్తున్న సినిమాలో త్రిష హీరోయిన్. సిమ్రాన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం ప్యూర్ మాస్ ఫీస్ట్‌గా ఉండబోతుందని ట్రైలర్ చూస్తే స్పష్టమవుతుంది. ఈ సినిమాతో అజిత్ మరోసారి బాక్సాఫీస్ దగ్గర దుమ్ములేపడం ఖాయమని అభిమానులు కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఏప్రిల్ 10న వరల్డ్‌వైడ్ గ్రాండ్ రిలీజ్ కానున్న సినిమా ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# దేవర-2 ఉంటుంది



టాలీవుడ్‌లో తెరకెక్కిన 'దేవర' మూవీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన సినిమా పూర్తి యాక్షన్ డ్రామాగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సినిమా బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. కానీ, ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తున్న సినిమాలు, ఆయన నెక్స్ట్ చిత్రాల లైనప్ చూస్తుంటే ఇప్పట్లో 'దేవర-2' ఉండదనే కామెంట్స్ వినిపించాయి. తాజాగా ఎన్టీఆర్ ఈ కామెంట్స్‌పై స్పందించాడు. " 'దేవర-2' ఉండబోదని మాట్లాడుకునే వారికి చెబుతున్నా.. 'దేవర-2' ఖచ్చితంగా ఉంటుంది. కానీ మధ్యలో ప్రశాంత్ నీల్ వచ్చాడు కాబట్టి కొంచెం బ్రేక్ ఇచ్చాం.." అంటూ తారక్ కుండబద్దలు కొట్టాడు. దీంతో 'దేవర-2'పై ఏర్పడిన సందేహాలు తొలగినట్లు అయ్యింది. ఇక కొరటాల తెరకెక్కించిన రివెంజ్ యాక్షన్ డ్రామాలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించగా సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్రలో నటించాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ సినిమా సీక్వెల్ ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతుందా? అని అభిమానులు చూస్తున్నారు.

# పెద్ది.. ఫస్ట్ షాట్‌కు రెడీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'పెద్ది' ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తుండటంతో మూవీపై అంచనాలు నెక్స్ట్ లెవెల్‌లో క్రియేట్ అయ్యాయి. ఇక సినిమాకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేయనుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇటీవల ఈ మూవీ నుంచి టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్స్ రివీల్ చేయగా, ప్రేక్షకులనుంచి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. ఇక ఇప్పుడు సినిమా నుంచి మరో బిగ్ అప్డేట్ ఇవ్వనున్నారు. 'పెద్ది' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ గ్లింప్స్ 'పెద్ది ఫస్ట్‌షాట్'కు మేకర్స్ టైమ్ ఫిక్స్ చేశారు. శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఈ మూవీ రిలీజ్ డేట్ గ్లింప్స్‌ను ఏప్రిల్ 6న ఉదయం 11.45 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ గ్లింప్స్‌కు సంబంధించిన మిక్సింగ్ కూడా పూర్తయ్యిందని.. ఇక ప్రేక్షకులు ఈ ట్రీట్‌ను ఆస్వాదించడమే తరువాయి అనే విధంగా బుచ్చిబాబు, ఏఆర్ రెహమాన్ కలిసి ఉన్న ఫోటోను మేకర్స్ తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇక ఈ సినిమాలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, జాన్వీ కపూర్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

